RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 90 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22 ఆదివారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## హఠయోగ ఆశ్రమం యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.






నగర నిజం న్యూస్ జూన్ 20మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను 21 శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, జవహర్ నగర్ మాజీ మేయర్ లు దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మేకల కావ్య, బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచన్ కుమార్, గోగుల సరిత, టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, జవహర్ నగర్ సీఐ సైదయ్య, అడ్మిన్ ఎస్ ఐ ఇద్రిస్ అలీ, మహిళా ఎస్ ఐ బీ మమత, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, రాష్ట్ర బీసీ సంఘాల జే ఏ సీ చైర్మెన్ కుందారం గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫినాం సంస్థ దేశవ్యాప్తంగా ప్రత్యేక యోగా, ధ్యానం శిబిరాలను నిర్వహించింది.





హైదరాబాద్, జూన్ 21 (నగర నిజం):ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫినాం సంస్థ దేశవ్యాప్తంగా ప్రత్యేక యోగా, ధ్యానం శిబిరాలను నిర్వహించింది. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు కార్యాలయాల్లో 1100 మందికి పైగా ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు సంస్థ యొక్క నిబద్ధతను ఫినాం మళ్లీ రుజువు చేసింది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నంచరయ్య బయ్యిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగుల మానసిక సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వబడుతోంది. ప్రతి కొత్త ఉద్యోగి ఉద్యోగంలో మొదటి రోజే ధ్యానం తో ప్రారంభించాలి అనే సాంప్రదాయం సంస్థలో అమలులో ఉంది.ఈ సందర్భంగా ఫినాం సంస్థ హెచ్ ఆర్ మరియు టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి మాట్లాడుతూ "ఈ వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్యం అత్యంత కీలకం. ప్రశాంతమైన మనస్సే ఉత్తమ పనికి బేస్. అందుకే మా సంస్థ తరచూ యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది" అన్నారు.హైప్రెషర్ కార్పొరేట్ వాతావరణంలో ఫినాం సంస్థ ఆరోగ్యకరమైన కార్యాచరణ వాతావరణాన్ని అందించడంలో ఆదర్శంగా నిలుస్తోంది. అంతర్గత శాంతిని మెరుగుపరుస్తూ టెక్నాలజీ వృద్ధికి తోడ్పడే విధంగా సంస్థ కొనసాగుతోంది.

**• ఫినాం సంస్థ గురించి:**

ఫినాం లక్ష్యం ఒక బిలియన్ మందికి సరైన ఉద్యోగ అవకాశాలను కల్పించడమే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టాలెంట్ అనుభవాల ద్వారా సంస్థలు ఉద్యోగులను వేగంగా నియమించుకోవటానికి, వారి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయటానికి, అలాగే ఎక్కువ కాలం పాటు నిలిపి ఉంచేందుకు ఫినాం సహాయపడుతుంది. ఫినాం ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ విస్తృతమైన ఫీచర్లను కలిగి ఉంది.అంతర్జాతీయ స్థాయిలో ఫినాం సంస్థ అనేక పురస్కారాలు అందుకుంది. వాటిలో ఇంక్.5000, డెలాయిట్ ఫాస్ట్ 500, బ్రాండన్ హాల్ టెక్నాలజీ అవార్డ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్, టిమ్మీ అవార్డు వంటి ప్రతిష్టాత్మక గౌరవాలు ఉన్నాయి.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు

**• మాజీ ఎంపీటీసీ నరసింహ గౌడ్ సన్మానించిన మాజీ అధ్యక్షులు ఎర్రవేల్లి నాగరాజు చారి**



షాద్నగర్ ప్రతినిధి జూన్ 21 నగర నిజం కొత్తూరు మండల మున్సిపల్ అధ్యక్షులు రణధీర్ గౌడ్, ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహించారు. పపిరస్ పోర్టల్ లో నిర్వహించిన యోగ డే కార్యక్రమంలో పాల్గొని యోగ యొక్క ప్రాముఖ్యతను ఇది చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది యోగా చేయడం వలన శారీరకంగా మానసికంగా భావోద్వేగ పరంగా సామాజిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందుతారని అనేక దీర్ఘకాలిక రోగాలు నేటి యాంత్రిక జీవన శైలి వలన కలిగే మానసిక ఒత్తిడి షుగర్ బిపి ఆర్థరైడ్ గుండె జబ్బులు వంటివి దూరం కాబడుతాయని తెలుపడం జరిగింది సాత్విక ఆహారం తీసుకోవడం మరియు యోగా విద్యను తన దైనందిన జీవితం లో ఒక భాగంగా చేసుకుని క్రమం తప్పకుండా సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని భారతదేశం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం యోగ కావున మనదైనటువంటి యోగాను అభ్యసించి మనిషి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రూలర్ అధ్యక్షుడు మహేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగలి రమేష్ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి మున్సిపల్ మాజీ అధ్యక్షులు నాగరాజు చారి, దాసరి గణేష్ ,జోళ్ళ కుమార్ యూవ మోర్చా అధ్యక్షులు అంబటి శ్రీశైలం మున్సిపల్ యూవమోర్చా అధ్యక్షులు శ్రీశైలం భైరమోని నర్సింహ తుప్పర గణేష్,అరవింద్ సురేందర్ ప్రశాంత్ విక్రమ్ రెడ్డి వరుణ్ గౌడ్ మధు కట్ట శేఖర్ ,శ్రీను, శ్రీధర్, నవీన్, వన్నాం శ్రీను , సాయి హనుమంతు నాయక్, హరీష్ మహేష్ శివ కొత్తూరు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## -యోగాతో సంపూర్ణ ఆరోగ్యం-

# శారదా విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి

**• శంషాబాద్ మధురా నగర్ లోని శ్రీ శారదా విద్యా మందిర్ స్కూల్ ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు**

**• యోగాసనాలు వేసిన విద్యార్థులు**









రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి): మానసిక ఉల్లాసం తో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతగానో దోహదపడుతుందని శ్రీ శారదా మందిర్ పాఠశాల కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యార్థులు యోగాను తమ జీవితంలో భాగంగా మార్చుకొని నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని ఆయన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ, మధురానగర్ కాలనీ లోని శ్రీ శారదా విద్యా మందిర్ స్కూల్ ఆవరణలో యోగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన స్కూల్ కరెస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి.... దైనందిన జీవితంలో యోగ తప్పనిసరి అని చెప్పారు. యోగాకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందని మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి కొనియాడారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశంలో పుట్టిన యోగా ను తమ జీవితంలో భాగంగా చేసుకుంటున్నారని, ఇది భారతీయులందరికీ గర్వకారణం వంటిదన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 దేశాలలో ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని దేవేందర్ రెడ్డి వెల్లడించారు.నేటి ఆధునిక ప్రపంచంలో మనిషి అనేక రుగ్మతలతో మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటి నుండి గట్టెక్కాలంటే యోగా ఒక్కటే మార్గమని దేవేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిళ్లను అధిగమించడానికి తప్పనిసరిగా యోగ చేయాలని దేవేందర్ రెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, తద్వారా ఎన్నో విజయాలు సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. యోగ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్లో ప్రతిరోజు విద్యార్థులకు యోగ పాఠాలు నేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు వివిధ భంగిమలతో యోగాసనాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా శిక్షకులు లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో కొనసాగిన ఈ కార్యక్రమంలో శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఫాతిమా, మనీషా, సంధ్య, అప్సర్, అపర్ణ, ఆసియా, అఖిల, సువర్ణ, రాణి, దౌలత్ బి, శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు మరింత మంచి పేరు తేవాలి

**• విద్యార్థులను సన్మానించిన యువ మోర్చా అధ్యక్షుడు వణంపల్లి శ్రవణ్**





మహేశ్వరం,జూన్ 21, (నగరనిజం)మోడల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి అత్యధిక మార్కులు సాధించడంతో వారిని బీజేపీ యువ మోర్చా అద్యక్షులు వనంపల్లి శ్రవణ్ ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమైన ఉపాధ్యాయుల నిబద్ధతను పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభపై గర్వపడుతున్నాం. భవిష్యత్తులో మోడల్ స్కూల్‌కు మరింత మంచి పేరు తీసుకురాగలుగుతారన్న ఆశయంతో ఉపాధ్యాయులం మరింత కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
22 ఆదివారం,జూన్,2025

# రంగాపూర్ గ్రామంలో ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు



షాద్నగర్ ప్రతినిధి జూన్ 21 నగర నిజం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగానందిగామ మండల పరిధిలోని రంగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్, ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ తోట మహేందర్, మాజీ వార్డ్ నెంబర్ కల్వకోల్ శేఖర్ గౌడ్ గ్రామపంచాయతీ కారోబార్, విద్యార్థులు విద్యార్థినీలతో యోగా ఆసనాలు చేయించి, ప్రతి వ్యక్తి ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా దృఢపడుతారు అని తెలియజేశారు. ప్రతిరోజు ప్రతి మనిషి నడక నడవడం వలన, ధ్యానం చేయడం, ప్రాణాయం చేయడం, అలోమా ..విలోమా చేయడం వలన, మనిషి యొక్క ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా , జీవితం యొక్క లైఫ్ పొడిగించబడుతుంది అనీ తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు శారీరక యోగాసములతో పాటు ధ్యానం కూడా చేయాలని తెలియజేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా వాకింగ్ చేస్తూ, యోగాసనాలు చేస్తూ, ధ్యానము తప్పకుండా చేయాలని తెలియజేశారు. యోగాసనులతోపాటు ప్రతి మనిషి 45 సంవత్సరములు దాటిన తర్వాత , తను తీసుకునే ఆహారపు అలవాటులను మార్చుకోవాలని తెలియజేశారు.

# మానసిక ఆరోగ్యానికి యోగాను అలవర్చుకోవాలి





- ఉపాధి హామీ కూలీలతో యోగా కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ సెక్రెటరీ

మహేశ్వరం, జూన్ 21, (నగరనిజం) :అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పులిమామిడి గ్రామ పంచాయతీ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు యోగాసనాల ప్రాధాన్యతను వివరించారు, వారికి యోగా ప్రాథమిక ఆసనాలు చేయించారు.ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ దేహానికి ఆరోగ్యమే ధనము. కూలీ పనులతో శ్రమించే కూలీలు శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగాను అలవర్చుకోవాలన్నారు. రోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగాకు కేటాయించాలని తెలిపారు.ఉపాధి కూలీలు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఆదరించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలి ఆయన సూచించారు. కారయాలయంలో గ్రామ యువత పాల్గొన్నారు.

# యోగ ద్వార ఆరోగ్య సమస్యల నుంచి దూరం కావాలి

- బిజెపి సీనియర్ నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి





కందుకూరు,జూన్ 21 : ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కందుకూరు మండల పరిధిలోని టంకర్ రామిరెడ్డి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి,సాదా మల్లారెడ్డి,అనే గొని అశోక్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ,భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి మన యోగ కార్యక్రమాలను అందరికీ పరిచయం చేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని వారు అన్నారు.ప్రతి ఒక్కరు ఈయోగా కార్యక్రమాలను తమ ఇంట్లో చేసుకొని తమ ఆరోగ్యాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్య సమస్యల నుంచి దూరం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లబోలు నరసింహారెడ్డి, ముచ్చర్ల ఎంపిటిసి బక్క మల్లేష్, ఆకులమైలారం మాజీ ఎంపీటీసీ అచ్చన పాండు,గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్,మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,దళిత మోర్చా నాయకులు రాములు, మండల కార్యదర్శి చిలకల రఘునందన్, యువమోర్చా నాయకులు కళ్లెం సుధాకర్ రెడ్డి,కళ్లెం చెన్నారెడ్డి,సామ దయాకర్ రెడ్డి, అంబటి కృష్ణ,లక్ష్మారెడ్డి,మోహన్ రెడ్డి,తాళ్ల నరేందర్ ముదిరాజ్,సురేష్ నాయక్, మహేందర్,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

- దుబాయ్ కి వెళ్తుండగా అదుపులోకి తీసుకున్న వరంగల్ పోలీసులు
- వరంగల్ లో గ్రానైట్ వ్యాపారి మనోజ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు
- శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి హనుమకొండ లోని సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలింపు
- సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క, కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాగరాజు బినామీలు అక్రమ మైనింగ్ చేస్తున్నారని ధ్వజమెత్తిన కౌశిక్ రెడ్డి
- అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్న కౌశిక్ రెడ్డి





రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శంషాబాద్ విమానాశ్రయంలో వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం తెల్లవారుజామున కౌశిక్ రెడ్డి హైదరాబాద్ నుండి దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించగా శంషాబాద్ విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే... వరంగల్ హనుమకొండ పరిధిలోని గ్రానైట్ వ్యాపారి మనోజ్ రెడ్డి పాడి కౌశిక్ రెడ్డి పై సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి తన పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఇప్పటికే కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి పై వరంగల్ సుబేదారి పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దుబాయ్ వెళ్లేందుకై శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేసిన నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పోలీసులు శంషాబాద్ పోలీసుల సహకారంతో నిందితుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

- సీఎం రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగిన పాడి కౌశిక్ రెడ్డి

ఇదిలా ఉండగా ఎయిర్పోర్టులో వరంగల్ పోలీసులు అరెస్టు చేసిన సందర్భంలో పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రా సీతక్క పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వరంగల్ హనుమకొండ పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క, మాజీ మంత్రి కడియం శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే నాగరాజు కు సంబంధించిన బినామీ ఈ క్వారీ ని నడుపుతున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. 20 ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతున్న అక్రమ క్వారీ వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై ప్రశ్నించినందుకే పోలీసులు తనపై తప్పుడు కేసు బనాయించారని ఆయన ఆరోపించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, ప్రజాక్షేత్రంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తామని పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించారు

# కార్మిక సమస్యలు పరిష్కరించాలని దేవరకద్ర మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు



జూన్ 21,(నగరనిజం ప్రతినిధి) కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 9,జులై 2025న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెకు సంబంధించిన నోటీసును మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మునిసిపల్ కమీషనర్ లక్ష్మారెడ్డికి శనివారం రోజు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టం జరిగే 4లేబర్ కోడ్లను రద్దు చేయాలని,నెలకు 26000 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, మునిసిపల్ సిబ్బంది ని పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి.వేణుగోపాల్,అధ్యక్షుడు రాములు,ప్రధాన కార్యదర్శి నరహరి, సహాయ కార్యదర్శి రాజు,భాను,రమేష్ పాల్గొన్నారు.

# పుట్టిన ఊరికి సేవ చేయాలనే ఉద్దేశంతో సామాజిక కార్యక్రమాలు

- వెంకటాయపల్లిలో విద్యార్థులకు కరాటే బెల్టుల పంపిణీ
- సొంత ఖర్చులతో కరాటే నేర్పించిన సామజిక వేత్త రామాంజనేయులు
- ఎస్ఆర్ఎస్ యువసేన చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందిస్తున్న ప్రజలు








జూన్ 21,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో కరాటే బెల్టుల ప్రధానోత్సవం శనివారం రోజు నిర్వహించడం జరిగింది.వెంకటాయపల్లి గ్రామంతో పాటు దేవరకద్ర,చౌదర్ పల్లి,జమిస్తాపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థులకు కరాటే పరీక్షలు నిర్వహించారు.అనంతరం వారి అర్హతలను బట్టి బ్లాక్,రెడ్,ఎల్లో,ఆరెంజ్ బెల్టులను యువ నాయకుడు,సామాజిక వేత్త రామాంజనేయులు చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత కొంతకాలంగా సామాజిక కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు.దీనిలో భాగంగా 100 మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో కరాటే ని నేర్పించడం జరిగిందన్నారు.కరాటే నేర్చుకోవడం వలన శారీరకంగా,మానసికంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.అదేవిధంగా తనను తాను కాపాడుకోవడం కోసం కూడా విద్యార్థులకు ఈ కరాటే ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.పలువురు గ్రామస్తులు రామాంజనేయులును అభినందిస్తూ,శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,ప్రభుత్వ పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,కరాటే మాస్టర్లు మరియు ఎస్ఆర్ఎస్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్





రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ వద్ద శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నిర్వహించిన ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ తోపాటు శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు స్థానిక మాజీ కౌన్సిలర్ పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలతో అలరించారు. యోగా గురువు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్కూలు ఉపాధ్యాయులు, స్థానిక నేతలు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్... శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో తాము భాగస్వామ్యం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యోగా మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి ప్రతిరోజు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని నరేందర్ తో పాటు శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సరస్వతి శిశు మందిర్ స్కూల్ సిబ్బందికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని నరేందర్, సంజయ్ యాదవ్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కొత్త శ్రీనివాస్ గుప్తా, శ్యామ్, చెన్నయ్య, దూడల శ్యామ్ గౌడ్, శశిధర్ తో పాటు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి మరియు పుస్తకాల వ్యాపారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి: భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు డి శేఖర్



కొల్లాపూర్ జూన్ 21 (నగరనిజం) ప్రవేటు విద్యాసంస్థలు బుక్స్ ,ఫీజులు ఇష్టారీతిగా పెంచుకొని పేదలను విద్యకు దూరమయ్యేలా చేస్తూన్నాయని బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు డి శేఖర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్థికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతోంది. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు ఇతర ఖర్చుల పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక పాఠ్యపుస్తకాల విషయంలో, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్‌లో రూ.200కే దొరికే పుస్తకాన్ని రూ.600కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు పాఠశాలలు తమకే అనుకూలంగా ముద్రించిన నోట్స్, వర్క్‌బుక్స్ పేరుతో కొన్ని వేల రూపాయల మేర డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విధమైన దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాధికారి (డిఈఓ ), మండల విద్యాధికారి (ఎంఈఓ )లు ప్రతి పాఠశాలపై సమీక్ష జరిపి, ఫీజుల వివరాలు, పుస్తక వితరణ వివరాలను సేకరించాలి. విద్యార్థుల భవిష్యత్‌ను డబ్బు కోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ ఎస్వి విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాసుంబాబా జయరాం కార్తిక్ షాష శ్రీరాం కమల్ తదితరులు పాల్గొన్నారు.

## 'సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరి'

## నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి





నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 21 (నగరనిజం) మారుతున్న జీవన శైలి, పని వత్తిడి వల్ల అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతి దినం యోగా భాగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి సూచించారు. శనివారం ప్రపంచయోగా దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో కళాశాల వైద్య విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, అధ్యాపక బృందం, వైద్య విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. వైద్య కళాశాలలో యోగా గురువులు రాము, సుధాకర్ లు విద్యార్థులకు యోగాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ..యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ప్రాచీనకాలం నుండి భారత దేశంలో మన పూర్వీకులు యోగ చేయడం జీవితంలో భాగంగా ఉండేదని, దీనిని 2014 లో భారత ప్రధాని జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా అమలు అయ్యేటట్లు చేశారన్నారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం పాటించడానికి కారణం జూన్ 21న సూర్య కాలం మిగతా రోజులకంటే ఎక్కువ సమయం ఉంటుందన్నారు. ప్రతినిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తి కలుగుతుందన్నారు.వైద్య కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ యోగా కార్యక్రమంలో వైద్య కళాశాల అధ్యాపక బంధం 400 మంది వైద్యా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయంకాలం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



కొల్లాపూర్ జూన్ 21 (నగరనిజం ) పాన్ గల్ మండలపరిధిలోని దవాజి పల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బి శ్రీనివాసులు సాయంత్రం సందర్శించారు. వాస్తవానికి ప్రాథమికోన్నత పాఠశాలలో సాయంకాలం 4.15 నిమిషాలకు ముగుస్తాయి. కానీ దావాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలకి ఇచ్చిన మాట మేరకు ప్రతిరోజు 5 గంటల వరకు సాయంకాలం బడి నడుపుతూ ఉండటం విశేషము. బడిబాటలో భాగంగా మాట ఇచ్చారు. దాన్ని నిలబెట్టుకుంటున్నారన్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచే ప్రయత్నంలో సాయంకాలము 5గంటల వరకు అక్కడే ఉండి విద్యార్థులచే సామూహికంగా చదివిస్తున్నారు. దీనిపట్ల గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది మొత్తం మండలానికి ఒక ఆదర్శవంతమైనటువంటి కార్యక్రమంఅని, డబ్బులకన్నా సమయం చాలా విలువైనదిగా మారిన ఈ వేగవంతమైన కాలంలో కుటుంబంతో గడపాల్సిన వ్యక్తిగత సమయాన్ని పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కొరకు కేటాయించడం వెనక ఉపాధ్యాయుల త్యాగం ఉన్నదని పాన్గల్ మండలంలోని ఉపాధ్యాయులందరికీ కూడా ఇది ఒక ప్రేరణగా నిలుస్తుందని ఆశించవచ్చు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు డి రాధాకృష్ణ, వాలంటీర్లు శరణ్య, భాగ్యశ్రీ, మహమ్మదాపురం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ ఆనంద్, సీఆర్పీలు గోవింద్, భార్గవి, రమాదేవి పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిళ్ళను అధిగమించండి - పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్-

- తెలంగాణ పోలీస్ అకాడమీలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు
- పోలీసు సిబ్బందితో కలిసి యోగాసనాలు వేసిన అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్










రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం తల మునకలై ఉండే పోలీసులు మానసిక ఒత్తిళ్లను అధిగమించడానికి యోగాను అలవాటు చేసుకోవాలని ఐపీఎస్ అధికారిని, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పిలుపునిచ్చారు. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, తద్వారా మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. శనివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో హార్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు వాణి బాల, నిఖిల్ మిశ్రా, మౌనిక, పురుషోత్త, శ్రీని, దేవాశిష్ తో పాటు నిశ్చల ఆధ్వర్యంలో యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్, ఐపీఎస్ అధికారిని అభిలాష బిస్త్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పోలీసు సిబ్బందితో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డైరెక్టర్ అభిలాష బిస్త్.... పోలీసులు అనునిత్యం నేరాల నియంత్రణలో బిజీబిజీ లైఫ్ ను గడుపుతారని చెప్పారు. దీనివల్ల మానసిక ఒత్తిళ్లకు గురవుతుంటారని, అందువల్ల మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి యోగాను తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆమె దిశా నిర్దేశం చేశారు. యోగా వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ప్రధానంగా శారీరక శ్రమలు వెంటనే దూరమవుతాయని అభిలాష బిస్త్ పేర్కొన్నారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులను పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మొమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ తో పాటు అక్కడ మీ జాయింట్ డైరెక్టర్ మురళీధర్ (ఐపీఎస్ అధికారి), డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీదేవి సహా ఏడి లు, డీఎస్పీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్డీవో



జగిత్యాల జూన్ 21( నగర నిజం) యోగాన జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో శనివారం జరిగిన యోగ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలని కోరారు. కలెక్టర్ యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలి

- ఐపిసి తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు



హైదరాబాద్ జూన్ 21 (నగర నిజం న్యూస్ ) మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలనిఐపిసి తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ మారుతి నగర్ లో జరిగిన మాతృదేవోభవ సత్సంగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత మాతృ ప్రేమ యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసి తల్లిని ఎప్పటికీ మర్చిపోరాదని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిని ప్రేమతో సంతోషంతో జీవించే విధంగా చూడాలని కోరారు. తల్లి గురువని ఆమె రుణం తీర్చుకోలేమని అంత కష్టపడి పెంచిన పిల్లలు తల్లిని ఎంత బాధపెట్టిన ప్రేమించి ఎప్పుడు తన పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా ఆయుష్ నిండుగా ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన తల్లిని ఎల్లవేళలా తలచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, సెంట్రల్ కోఆర్డినేటర్ సెల్వ రాజు జాతీయ నాయకురాలు చిత్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ కుమారి సరిత , మహిళా నాయకురాలు ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు

## యోగా మన పురాతన వారసత్వ సంపద..

- ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే కార్యం యోగాను పాటిద్దాం
- యువతను, విద్యార్థులకు మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపు



ఇబ్రహీంపట్నం జూన్ 21 (నగరనిజం న్యూస్ ) యోగా మన పురాతన వారసత్వ సంపద అని, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే కార్యం యోగాను పాటిద్దాం అని బువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపు నిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజల్ మున్సిపాలిటీలోని శాంతినికేతన్ స్కూల్ గ్రౌండ్లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన యువతను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శారీరక మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిస్తు ప్రపంచానికి మన సంస్కృతి యొక్క గొప్పతనాన్ని చాటుదామన్నారు. "యోగత్ ఆరోగ్యం భవతి"లియోగా అనేది మనసు, శరీరం మరియు ఆత్మను సమతుల్యం చేసే దివ్య సాధనం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు "సమత్వం యోగ ఉచ్యతే" (2.48) అని, సమతుల్యతే యోగమని ఉపదేశించారు. కర్మ యోగ, జ్ఞాన యోగ, భక్తి యోగ, ధ్యాన యోగల ద్వారా జీవితంలో శాంతి, స్థిరత్వం మరియు ఆరోగ్యాన్ని సాధించవచ్చని గీత సూచిస్తుందన్నారు.ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఆరోగ్యం, మానసిక ఏకాగ్రత మరియు ఉన్నత లక్ష్యాల సాధన కోసం యోగాన్ని అలవరచుకోవాలని కోరాను.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతర కృషి ఫలితంగా యోగా ఈ రోజు ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారి, గ్లోబల్ హార్మోనీ మరియు శాంతికి సాధనంగా రూపొందిందన్నారు.

## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టంపై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలి

- ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదుల "రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



హైద్రాబాద్ జూన్ 21 (నగరనిజం న్యూ స్) ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం పై, చర్చ కు పార్లమెంట్ లో బిల్లు తక్షణమే పెట్టాలని పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులతో గన్ పౌండ్రి సూర్యాలోక్ కాంప్లెక్స్ "రౌండ్ టేబుల్ సమావేశం "జరిగింది ఈ సమావేశంలో, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, తెలంగాణ సిఎం రేవంతరెడ్డికి బహిరంగ లేఖ కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ సాధన వ్యవస్థాపక అధ్యక్షులు జై బాబు మాట్లాడుతూ తెలంగాణలో వలసవాద దోపిడీని అడ్డుకునేందుకు స్థానికత నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ విద్య రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధ్యాధిక రంగాల్లో స్థానిక భూమిపుత్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యాచరణతోక్షేత్ర స్థాయికి, కార్యక్రమం, దేశావ్యాప్త ఆందోళనలో బాగంగా తెలంగాణ అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు, సమావేశాలు సదస్సులు, ర్యాలీలు సభలు, జరపాలని రూపకల్పన, సమావేశంద్వారా రూపొందించామన్నారు తెలంగాణ లో, వలస వాద దోపిడీని అడ్డుకునేందుకు, స్థానికత నిరుద్యోగ ఎస్సి,ఎస్టి,ఓబిసి,యువత కు ప్రైవేట్ రంగాల్లో, విద్య ఉద్యోగ, ఉపాధి ఆర్థిక రంగాల్లో 371ఆర్టికల్ ద్వారా రాష్ట్రాలకు అవకాశల్లో రక్షణలు కల్పించే అవకాశం ఉన్నందున,స్థానిక భూమి పుత్రులకు, జార?ండ్,హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ప్రెయివేట్ రంగంలో స్థానికులకు 75%రిజర్వేషన్ లు కల్పించాయని అదే వరుసలో తెలంగాణ, యుపి, బీహార్ రాష్ట్రాలు ఉన్నాయని అన్నారు, తెలంగాణాలో ఎన్నికల ముందు ప్రై వేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం తెస్తామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని వక్తలు మాట్లాడారు, అలానే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ రంగాన్ని బ్యాలన్స్ చేసి, పార్లమెంట్ నుండి చట్టం వచ్చేలా కాంగ్రెస్, బీజేపీ ఎంపీలతో మాట్లాడి పౌర సమాజ పక్షంగా బిల్లు పై పోరడాలని, తెలంగాణ ఆస్థిత్వాన్ని తెలంగాణ విద్యార్థి, యువత మూడింట రెండువంతులమంది, ప్రైవేట్ రిజర్వేషన్ చట్టం కోరుకొంటున్నారన్నారు. .హర్యానా కోర్టు స్వేచ్ఛ సమానత్వలకు విగాతం కల్పిస్తుందని హర్యానా రాష్ట్రం కల్పించిన ప్రైవేట్ రిజర్వేషన్ చట్టం నిలుపుదలచేసిందని ఎలాంటి రాజ్యాంగ ఉల్లంగణలు లేకుండా చట్ట పరమైన చర్యలుతో పార్లమెంట్ నుండిప్రై వేట్ రిజర్వేషన్ బిల్లు సాధించే బాధ్యత సిఎం తీసుకో వాలని కోరారు.,ప్రైవేట్ విద్యా సంస్థల్లో సుప్రీం కోర్టు 25%రిజర్వేషన్ కల్పించాలని ఇచ్చిన తీర్పు ఈ ఏడాది నుండే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐపిసి పార్టీ అధ్యక్షులు కేబీ శ్రీధర్ , చిత్ర ,అంజలి దేవి, సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ - భువనేశ్వర్ విమానంలో సాంకేతిక సమస్య

- విమానం రద్దు



రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్తున్న ఎయిర్ అలైన్స్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్లాల్సిన ప్రయాణికులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం 9-35 కి హైదరాబాద్ నుండి 9ఐ 779 ఎయిర్ అలైన్స్ విమానం ముంబాయి కి బయలుదేరేందుకు సిద్ధమయ్యింది. ఈ మేరకు భువనేశ్వర్ వెళ్లడానికి 24 మంది ప్రయాణికులు బోర్డింగ్ పూర్తి చేసుకున్నారు. అయితే టేకాఫ్ కు సిద్ధమవుతున్న సమయంలో విమానం ఇంజన్ లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో పైలట్ విమానాన్ని నిలిపివేశారు. మరోవైపు సాంకేతిక సమస్య కారణంగా హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్లాల్సిన విమానాన్ని రద్దు చేస్తున్నట్లు ఎయిర్పోర్ట్ వర్గాలు ప్రకటించాయి. భువనేశ్వర్ వెళ్లాల్సిన 24 మంది ప్రయాణికులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

- యోగాసనాలు వేసిన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది, ఎయిర్ పోర్ట్ సిబ్బంది





రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):24 / 7 విమాన ప్రయాణికులకు సేవలు అందించడంలో తలమునకలై ఉండే సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది తో పాటు ఎయిర్పోర్ట్ సిబ్బంది యోగాసనాలతో సేద తీరారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఏకమై యోగాసనాలు వేసి మానసిక ఉల్లాసాన్ని పొందారు.శనివారం నాడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనుభవజ్ఞులైన యోగా శిక్షకుల ఆధ్వర్యంలో విమానాశ్రయం సిబ్బంది యోగాసనాలు వేశారు. సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది,విమానాశ్రయం సిబ్బంది,రక్షా సిబ్బంది సహా పలువురు ప్రయాణికులు అంతా ఒక్కచోట చేరి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. యోగా దినోత్సవ వేడుకలతో శంషాబాద్ విమానాశ్రయం సందడిగా మారింది. ఈ వేడుకల్లో విమానాశ్రయం సీనియర్ అధికారులతో పాటు సీఐఎస్ఎఫ్ అధికారులు, విమానాశ్రయం సిబ్బంది, రక్షా సిబ్బంది సహా పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి





మహేశ్వరం జూన్ 21 (నగరనిజం) :పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "ప్లాంట్ గివింగ్ డే" కార్యక్రమాన్ని వై.ఇ.ఎల్.పీ. (యూత్ ఇన్ లీడర్షిప్ ప్రోగ్రామ్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరికీ మొక్కలను పంపిణీ చేశారు.మొక్కలు పెంచడం వల్ల లభించే లాభాలు, భవిష్యత్ తరాలకు అందే ఆరోగ్యవంతమైన జీవన వాతావరణం గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్క నాటి, దాన్ని పెంచే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలోనూ కొన్ని మొక్కలను నాటారు.ఇది పర్యావరణ పరిరక్షణలో చిన్న కానీ విలువైన చర్యగా అభివర్ణించారు . వై ఇ ఎల్ పి ప్రోగ్రాం ద్వారా పాఠశాల విద్యార్థులకు పర్యావరణ అవగాహన కల్పించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా తమ పాఠశాలను ఎంపిక చేసినందుకు డిఇఓ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిజిఆర్ సంస్థ ప్రతినిధి రజనీకాంత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అరిస్టాటిల్ పి.జి. కాలేజ్ , కె.జి. రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2025



మొయినాబాద్, జూన్ 21 (నగర నిజం):అరిస్టాటిల్ పి.జి. కాలేజ్ మరియు కె.జి. రెడ్డి ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో 21 జూన్ 2025స్థలం అరిస్టాటిల్ పి.జి. కాలేజ్ క్యాంపస్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అరిస్టాటిల్ పి.జి. కాలేజ్ మరియు కె.జి రెడ్డి ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కాలేజ్ (కె.జి.ఆర్.సి.ఇ.టి.) సంయుక్తంగా 2025 జూన్ 21వ తేదీన యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యోగా ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో జరిగింది.కార్యక్రమం వేడుకగా ప్రారంభమై, యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమతుల్య జీవనానికి ఇది ఎలా దోహదపడతుందో వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రముఖ అతిథులు ఈ యోగా కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రఖ్యాత యోగా నిపుణులు డా. జి. అనురాధా రెడ్డి మరియు డా. డి. చంద్ర ప్రకాష్ యోగా శిక్షణ నిర్వహించారు. వివిధ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం మరియు శ్వాస నియంత్రణ వంటి అంశాల్లో శిక్షణ అందించారు. వారి నైపుణ్యం పాల్గొన్నవారికి యోగా యొక్క ఉపయోగాలపై లోతైన అవగాహన కలిగించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. సాయి సత్యనారాయణ రెడ్డి (కె.జి.ఆర్.సి.ఇ.టి. ప్రిన్సిపాల్), డా. శ్రీనివాస్ రెడ్డి గారు (అరిస్టాటిల్ పి.జి. కాలేజ్ ప్రిన్సిపాల్), ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లారెడ్డి, శ్రీ రమేష్, శ్రీ ఎం. రత్నాచారి తదితరులు హాజరై యోగా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ధన్యవాదములు తెలియజేసి, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితం లో భాగంగా చేసుకోవాలని తీర్మానించారు. విద్యాసంస్థలలో యోగాపై అవగాహన పెరుగుతోందనేదానికి ఈ కార్యక్రమం గొప్ప ఉదాహరణగా నిలిచింది.

# చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




మొయినాబాద్, జూన్ 21 (నగర నిజం):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అయుష్ శాఖ, యువజన సంఘాల సమైక్య మరియు స్యూర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (జి.హెచ్.పి.ఎస్.), చిలుకూర్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. "ఒక భూమి ఒక ఆరోగ్యం" అనే విశ్వస్థాయి థీమ్తో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలలో ఆరోగ్యపరమైన చైతన్యం పెంపొందించడానికి, యోగా ప్రాధాన్యాన్ని తెలియజేయడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి భీమ భరత్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, ఎంఈఓ మల్లయ్య, జీహెచ్డీ వైద్యాధికారి డాక్టర్ సమ్యుక్తా రాణి, ఉపకేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయిబాబా, ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో యోగా శిక్షకురాలు యెల్గాణి మహేశ్వరి గౌడ్ కామన్ యోగా ప్రోటోకాల్కు అనుగుణంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన పద్ధతులను అద్భుతంగా వివరించారు. విద్యార్థులు, యువత, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఆసక్తిగా అనుసరించారు.ఇటీవలి కాలంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయికి యువజన శక్తిని ఆరోగ్య దిశగా మలుపు తిప్పాలన్న లక్ష్యంతో యువజన సంఘాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనయ్య ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ం "యోగాను జీవనశైలిలో భాగంగ చుకోవడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. ఆయుష్ విధానాలు ప్రజారోగ్యానికి ప్రధాన ఆయుధాలు" అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, యువతలో యోగా పట్ల అవగాహన పెంపొందించేలా సంయుక్తంగా పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.కార్యక్రమం చివర్లో భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, యోగా ద్వారా ఆరోగ్యంగా ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.

# యోగాతోనే ఆరోగ్యం మానసిక ప్రశాంతత

- నవీన్ పామిడి సీఈవో పై నైట్ ఇన్ఫో సొల్యూషన్స్



యోగబ్యాసంతోనే ప్రజలు ఆరోగ్యవంతంగా మానసిక ప్రశాంతతతో జీవిస్తారని తద్వారా సుఖ సంతోషాలతో జీవిస్తారని పై నైట్ ఇన్ఫో సొల్యూషన్స్ సీఈవో నవీన్ పామిడి తెలిపారు 21.6.2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పంజాగుట్ట నాగార్జున హిల్స్లోని పై నైట్ ఇన్ఫో సొల్యూషన్స్ కార్యాలయంలో సీఈవో నవీన్ పామిడి ఆధ్వర్యంలో జరిగిన యోగ అవగాహన తరగతులలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నవీన్ పామిడి మాట్లాడుతూ ముఖ్యంగా యువత పని ఒత్తిడి ట్రాఫిక్కు సమయానికి భోజనం చేయకపోవడం మానసిక ఒత్తిడి వల్ల అనారోగ్యం పాలవుతున్నారని వాటిని అభిషేమించాలంటే యోగాభ్యాసమే సరైన మార్గమని తెలిపారు యోగ సాధన పల్ల జరిగే ప్రయోజనాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్ మనరామరాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షులు ధణేష్ సీనియర్ పాత్రికేయుడు సామాజికవేత్త వేల్పురి శ్రీనివాస్ ప్రత్యంగిరా వారాహిమాత ఉపాసకులు శ్రీ విశ్వేశ్వర స్వామీజీ రియల్ ఎస్టేట్ వ్యాపారి అయూబ్ తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలోని తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న

- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనంతరెడ్డి,
- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మసంఘం మండల అధ్యక్షుడు సంతోష్ చారి
- తెలంగాణ రాష్ట్ర సాధనే, శ్వాసగా, ధ్యానగా బతికిన వ్యక్తి జయశంకర్



మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 21( నగర నిజం) తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా బతికిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు సంతోష్ కుమార్ చారిలు పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత దివంగత నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి మండల విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనం గా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్ ది ప్రత్యేక స్థానమన్నారు. జయశంకర్ సార్ మార్గంలో కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందని చెప్పారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బాధిత సమాజం గళం విప్పినప్పుడు.. విద్యావంతులు కలం పట్టాలి అనే ఉద్బోధను జీవితాంతం ఆచరించిన జయశంకర్ సార్ నడిచిన దారిని అనుసరించటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వడ్ల నర్సింహ్మాచారి, రాజగో పాల్ చారి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మరో చరిత్ర సృష్టించనున్న మూన్ వాకర్ వంశీ కృష్ణ

- మూన్ వాక్ లో ప్రపంచ రికార్డు నెలకొల్పి 10 సంవత్సరాలు కానున్న సందర్బంగా వరుసగా 5వ సారి మరో ప్రపంచ రికార్డుకై ప్రణాళిక రచించిన మూన్ వాకర్



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 21::అంతర్జాతీయ వీఐపీ, మూన్ వాకర్ వంశీ కృష్ణ రాబోయే ఆగష్టు 29, 2025 నాటికీ మూన్ వాకింగ్ లో ప్రపంచ రికార్డు సాధించి 10 సంవత్సరాలు కానున్న సందర్భంగా ఆగష్టు 29 మైఖేల్ జాక్సన్ జయంతి పురస్కరించుకొని ఆ రోజు "ప్రపంచ ప్రఖ్యాత మైఖేల్ జాక్సన్ పాప్ సింగింగ్"లో మరో ప్రపంచ రికార్డు తో పాటు తాను కూడా మైఖేల్ జాక్సన్ ల సింగర్ డాన్సర్ గా అరంగేట్రం చేయనున్నట్లు తమ కార్యాచరణ ప్రకటించారు.ఈ రికార్డుని దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ కి అంకితం ఇస్తూ వారి కుటుంబానికి చేర్చే ప్రయత్నం చేస్తానని వంశీ తెలిపారు. గతంలో వంశీ మూన్ వాకింగ్ లో 4.3 కి.మీ. చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పడమే కాక ర్యాప్ సింగింగ్ లో 315 పదాలు కేవలం 1 నిమిషంలో పాడి ఇండియా ఏషియా రికార్డులని సాధించారు. అనంతరం అంతర్జాతీయ వీఐపీ హెూదా సాధించడం, గరుడాసన యోగలో ఏషియా రికార్డు, నాంచకు (కరాటే ఆయుధ) యుద్ధ విద్య లో కేవలం నిమిషంలో వ్యవధిలో 218 సార్లు సెకను వ్యవధి లో అత్యధికంగా 9 సార్లు మూమెంట్ చేసి ఇండియా రికార్డుని సాధించడమే కాక "4 సార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్" లో దేశ ప్రముఖుల సరసన ప్రస్థావింపబడడం తెలిసిన విషయమే.

# నేత్రదానం మహాదానం నంగునూరి సత్యనారాయణ





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,21, (నగరనిజం): నేత్ర దానం మహాదానం అని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్య యువ నాయకుడు గుండ మెట్టు రాములు అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న లయన్ నంగునూరి సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి అనుమతితో కంటి వైద్యుల నేతృత్వంతో కీర్తిశేషులు గుండ మెట్టు రాములు నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం,అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు కాగా అందరితో కలివిడిగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గుండ మెట్టు రాములు మరణం తీరని లోటు అని స్థానిక కౌన్సిలర్ సహనాజ్ సమీర్,గజ్వేల్ ప్రముఖులు గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు అనంతలోకాలకు వెళ్లిపోయాడని కన్నీరు మున్నీరుగా విలపించిన గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర కార్మిక మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిను శాలువాతో సత్కరించిన కార్యక్రమం



- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

దుబ్బాక నియోజకవర్గం , జూన్, 21,(నగరనిజం): ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి దుబ్బాకకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మంద చంద్ర సాగర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తమ్ నరేష్, ఎర్రోళ్ల బాల్ నర్సు, జీడిపల్లి రమేష్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

22 ఆదివారం,జూన్,2025

# భక్తులందరిపై అభిషేక తీర్థ జల సంప్రోక్షణ

- గర్భాలయం వద్ద అఖండ హారతి
- ప్రసాదాల నాణ్యతపై దృష్టి . మెట్ల మార్గంలో షెడ్డు నిర్మాణం
- ప్రసాదాల తయారీకి బాయిలర్ల ఏర్పాటు
- అఖండ దీపారాధన ప్రదేశంలో ప్రసాదాల టికెట్ కౌంటర్ల ఏర్పాటు





యాదగిరిగుట్ట, జూన్ 21: తిరుమల తిరుపతి మాదిరిగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని తీర్చిదిద్దే క్రమంలో శనివారం మరో ముందడుగు పడింది. శ్రీ స్వామి వారిని దర్శించుకునే భక్తులందరి పై అభిషేక సంప్రోక్షణ తీర్థ జలాలు చల్లే పద్ధతిని, గర్భాలయం ముందు అఖండ హారతి ఇచ్చే పద్ధతిని ప్రారంభించారు. ధర్మ దర్శనం ,ప్రత్యేక దర్శనాల ద్వారా ఆలయంలోకి ప్రవేశించే భక్తులందరిపై తీర్థ జలాలు చల్లుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ,ప్రధాన అర్చకులు , ఆలయ అధికారులు పాల్గొన్నారు ఈ విధానంపై భక్తులు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు

- ప్రసాదాల తయారీకి బాయిలర్లు

ప్రతి 40 నిమిషాల లోగా 102 కిలోల తయారీ సామర్థ్యం గల రెండు బాయిలర్లు ప్రసాదాల తయారీ విభాగంలో ఆలయ ఈవో ఎస్ వెంకట్రావు ఏర్పాటు చేశారు .దీని ద్వారా ఆలయంలో నిరంతర ప్రసాద పంపిణీకి సౌలభ్యం ఏర్పడనుంది . ప్రసాదాల తయారీలో నాణ్యతను పరిశీలించాల్సిందిగా సంబంధిత విభాగం అధికారులకు కూడా ఆయన సూచించారు .అంతేకాకుండా కొండపైకి మెట్ల మార్గం గుండా నడిచి వెళ్లే భక్తుల సౌకర్యార్థం షెడ్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండపైన అఖండ దీపారాధన ప్రదేశంలో లడ్డు పులిహోర ప్రసాద కౌంటర్లను నూతనంగా ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు.పవిత్రత, మౌలిక సదుపాయాలు, సంప్రదాయాలు తదితర అంశాలపై దృష్టి సారించిన ఈఓ వెంకట్రావు ను భక్త జనులు కొనియాడటం కనిపించింది.

# కొత్వాల్ గూడలో ముదిరాజ్ నేతల సామాజిక సేవ

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసిన రవీందర్ ముదిరాజ్, పూర్ణచంద్ర ముదిరాజ్








రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ లో ముదిరాజ్ నాయకులు సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోట్ బుక్స్ తో పాటు ఇతను సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ముదిరాజ్ నేతలను పలువురు అభినందించారు.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్, శంషాబాద్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ శనివారం నాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆపన్న హస్తం అందించారు. సొంత ఖర్చులతో నోటు బుక్స్ , పెన్నులు, జామెంట్రీ బాక్స్ తో పాటు టిఫిన్ బాక్సులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలనే లక్ష్యంతో తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్ తో పాటు యువజన కాంగ్రెస్ శంషాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ చెప్పారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నందున విద్యార్థులు కష్టపడి జీవితంలో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆదుకోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.రవీందర్ ముదిరాజ్, పూర్ణచంద్ర ముదిరాజ్ కు ఘనంగా సన్మానం .కొత్వాల్ గూడ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆపన్న హస్తం అందించిన హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్, శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ ను స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూప రాణి తో పాటు స్థానిక నేతలు ప్రశంసించారు. ఈ మేరకు వారికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ యుపిఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూపా రాణీ, స్థానిక నేతలు బాల్ రెడ్డి, వీర మల్లేష్, యాదయ్య, సురేందర్ రెడ్డి, స్వరూప, సంజయ్ గౌడ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటున్న కొత్త ప్రభాకర్ రెడ్డి





- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తీవ్ర ఆరోపణలు
- హరీష్ రావు కుట్రలో భాగమే కొత్త ప్రభాకర్ రెడ్డి డ్రామాలు.
- బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో దుబ్బాక నియోజకవర్గానికి ఇచ్చిన ఇండ్లపై, వాటి నాణ్యత పై చర్చకు సిద్ధమా
- కొత్త ప్రభాకర్ రెడ్డి గారు తేదీని ప్రకటించాలి
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

అక్బర్ పేట భూంపల్లి మండలం, జూన్,21,(నగర నిజం): దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిని నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రోటోకాల్ అనే పేరుతో కావాలనే అడ్డుకుంటున్నారని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆరోపించారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి సర్టిఫికెట్లు పంపిణీ అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ లబ్ధి కోసమే కొత్త ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటున్నారని విమర్శించారు.కొత్త ప్రభాకర్ రెడ్డి చేస్తున్న ఈ 'డ్రామాలు' అన్నీ మాజీ మంత్రి హరీష్ రావు పన్నిన కుట్రలో భాగమని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకుంటున్నా హరీష్ రావు దుబ్బాకలో మాత్రం కొత్త ప్రభాకర్ రెడ్డితో ప్రోటోకాల్ పేరుతో డ్రామాలు చేయిస్తున్నారని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని ఇళ్లు మంజూరు చేసిందో, వాటి నాణ్యత పై సూటిగా సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తేదీని ప్రకటించాలని కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కేసారి 3500 ఇండ్లను మంజూరు చేసింది. అది దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి పట్ల మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని చెప్పారు.దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అంకిత భావంతో పనిచేస్తున్నారని, ప్రజల అభ్యున్నతే తమ ముఖ్య లక్ష్యమని పాతూరి వెంకటస్వామి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూడా వెళ్లి దేవస్థానం డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, గోపరి లక్ష్మీ రమేష్, బొమ్మరపు సుకన్య ఎల్లం మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్









షాద్నగర్ ప్రతినిధి జూన్ 21 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ అంగుర్ నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, హాజరై అధికారులు, విద్యార్థులతో యోగ ఆసనాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిత్య జీవితంలో ప్రజలు, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బ్యాగరి ప్రసన్నలత యాదయ్య,షాద్ నగర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కరోళ్ల సురేందర్,బండి కృష్ణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- జర్నలిజం విలువలు పెంపొందించేందుకు కృషి చేద్దాం
- టీయూడబ్ల్యూజే - ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు గౌడ్






మేడిపల్లి,జూన్21(నగరనిజం):ప్రస్తుతసమాజంలోమారినపరిస్థితులకుఅనుగుణంగాజర్నలిజంవిలువలనుపెంపొందించేందుకుగానుజర్నలిస్టు సమన్వయంతో ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే ఐజేయూమేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి వెంకట్రాంరెడ్డిలుహాజరయ్యారు. మేడిపల్లి ప్రింట్ మీడియా నూతన అధ్యక్షులుగా చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా వడ్డేమానుసుందర్,కోశాధికారిగామరాటి మల్లేష్ లు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ... నేడు సామాజిక మాధ్యమాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా జర్నలిస్టులుగా మన కర్తవ్యాలను నిస్సందేహంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మన పాత్ర ఉండాలని అన్నారు.సమస్యలపరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలనుపెంపొందించుకునేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఈ ఎన్నికలకు సమన్వయ కర్తలు గా వీఎస్ఎన్ రెడ్డి, కల్యారి ఎల్లయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి ఎన్.రాములు యాదవ్, సభ్యులు ఎస్. సాగర్ రెడ్డి, రావు నాగిరెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డి, రేగు శ్రీనివాస్, కుమారస్వామి,మోతె రఘు తిరుపతిరెడ్డి,కొండకింది సురేందర్ రెడ్డి, విష్ణు గౌడ్, దయాకర్ రెడ్డి, భాస్కర చారి, శ్రీనివాస్ రెడ్డి, నరసయ్య గౌడ్, భగీరథరెడ్డి, రవి, మత్స్యగిరి, చింత రమేష్, బూష గణేష్, సిహెచ్ గణేష్, అంజన్ కుమార్, సందీప్ రెడ్డి, మధు, సిద్ధు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసంపల్లి భరత్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.



మొయినాబాద్, జూన్ 21 (నగర నిజం):శనివారం భరత్ బాబాయ్ జ్ఞానేశ్వర్ చేతుల మీద పుట్టినరోజు వేడుకలను శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారి భరత్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బర్తడే శుభాకాంక్షలు. తెలియజేసిన వారు జి. మాధవరెడ్డి,సురేష్,లక్ష్మణ్, రాజు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మజీద్ పల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి రెండవ వార్షికోత్సవ మహోత్సవం





వర్గల్ మండలం, జూన్,21,(నగర నిజం): మజీద్ పల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి రెండవ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లికి అలంకరించి గణపతి పూజ, రుద్ర హోమం, అభిషేకం, కుంకుమార్చన, పలు కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి పురోహితులు లక్ష్మణ చారి ప్రత్యేక పూజలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం పురాతన తరం నుండి వస్తున్న మొక్కుబడిగా గ్రామ ప్రజలు మొక్కును చెల్లించుకుంటున్నారు. తల్లి యొక్క అనుగ్రహంతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలు సకాలంలో పండి తల్లి యొక్క అనుగ్రహంతో అంతా మంచి జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గౌడ్, సుధాకర్ రావు ,గూడాల మనోహర్, శివరాములు, రమేష్ గౌడ్ ,రాజులు గౌడ్ ,కనకయ్య ,నరేష్ గౌడ్, వేణుగోపాల్ రావు, పరమేశ్వర్ ,ఇల్లెందుల శ్రీనివాస్, మహేష్, సత్తయ్య ,చెన్నయ్య, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తరువాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ , హైకోర్టు సీనియర్ న్యాయవాది,కొట్టాల యాదగిరి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,21,(నగరనిజం): నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ , హైకోర్టు సీనియర్ న్యాయవాది కొట్టాల యాదగిరి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డిలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానన్న విషయాన్ని మనందరికీ తెలిసిన విషయమే ఇచ్చిన మాట నిలబెట్టుకుని తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లకు పోతానని చెప్పడం జరిగింది. దీనిని ప్రతి ఒక్కరు నమ్మి ఓట్లు వేసి గద్దె ఎక్కినటువంటి రేవంత్ రెడ్డి మరి ఈరోజు మాట మార్చి నేడు స్థానిక ఎలక్షన్ల ను నిర్వహిస్తాను అని చెప్పడం విడ్డూరంగా ఉందని దీనికి విరుద్ధంగా ఎలక్షన్ల వైపు పోతే బీసీలను మోసం చేసినట్లు అయితదని అన్నారు. బీసీలను మోసం చేస్తే సహించబోమని అన్నారు కచ్చితంగా మరి రెండు బిజెపి, కాంగ్రెస్, ప్రభుత్వాలు దిగి రావాల్సిందే దిగివచ్చి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థలఎలక్షన్లకు పోవాలని డిమాండ్ చేశారు . పార్లమెంట్ బిల్లును రెండు సభలలో ఆమోదింపజేసి గవర్నర్ దగ్గర ఆమోదించబడ్డ తర్వాత రాష్ట్రపతి దగ్గరికి బిల్లు పోయిందని చెప్పడం జరిగింది మరి నిజంగా బిల్లు రాష్ట్రపతి వద్దకు పోయినట్లయితే జీవో తీసుకొచ్చారా రేపు స్థానిక ఎలక్షన్లల 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లకు పోవాలని వారు డిమాండ్ చేశారు. అలా కాకుండా మీకు ఎవరైనా అడ్డువస్తున్నారా మీకు జరుగుతున్న ఇబ్బంది ఏంది ఈరోజు బీసీ సామాజిక వర్గం మొత్తం మిమ్మల్ని ప్రశ్నిస్తుందని డిమాండ్ చేస్తుంది. ఎందుకంటే నిజంగా మీకు గనుక 42 శాతం ఇస్తే మీకేమన్నా ఇబ్బంది వస్తుందా ఎవరన్నా ఎక్కడైనా కోర్టు గాని వెళు న్నారా ఏ కులమైన కోర్టుకు వెళితే ఆ కులాన్ని బీసీలలో నుండి వెలివేస్తాం గతంలో గాని మొన్న గాని కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు యుపిఎఫ్ ఈ రెండు సంయుక్త ఆధ్వర్యంలో మొన్న మెదక్ లో జరిగిన బీసీల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ఒక పిలుపునివ్వడం జరిగింది. జులై 17వ తారీఖున రైలు రోకో చేస్తామని అన్నారు. బీసీల రిజర్వేషన్ ఇవ్వకపోతే రైలు రోకో చేస్తామని హెచ్చరించారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా మీరు ఎలక్షన్లకు పోయినట్లయితే రైలు రోకో చేస్తామని అని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గం మొత్తం ఆమె వెంబడి ఉండి బీసీల హక్కులను సాధించుకునేంతవరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం .అదేవిధంగా జూలై 15 16 17 తారీఖు నాడు రైల్లో ప్రయాణం చేస్తే తెలంగాణ నుండి గాని ఎక్కడి నుండైనా తెలంగాణకు వచ్చే రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులంతా ఇబ్బంది పడకుండా ఉండాలంటే ప్రయాణాలు రద్దు చేసుకోవడమే మంచిదని అన్నారు. ఎందుకంటే మా ఎన్నో రోజుల కల రిజర్వేషన్ లేక బీసీలు నిజంగా చాలా అన్ని విధాల అన్యాయానికి గురవుతున్నారు .కాబట్టి రిజర్వేషన్ కావాలనే ఉద్దేశంతోటి ప్రతి బీసీ కులాలు సబండవర్గాలు కలిసి వచ్చి అన్ని కులాలు గాని మద్దతు ఇవ్వాలని అన్నారు. లేకపోయినట్లయితే ఒక్కో కులానికి కనీసం ఎంపీటీసీ వార్డు మెంబర్ లేని కులాలు చాలా ఉన్నాయి అలాంటి కులాలు ఈరోజు ముందుకు రావాలని అన్నారు .రిజర్వేషన్ పరంగా వారికి రాజకీయంగా గాని ,ఉద్యోగ పరంగా గాని, విద్యాపరంగా గాని, అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి రిజర్వేషన్ ఇవ్వాల్సిందే రిజర్వేషన్ ఇచ్చేంతవరకు ఎలక్షన్లకు పోవద్దని మేము బీసీ కులాల తరఫున డిమాండ్ చేస్తున్నాం. నిజంగా మీరు మొండికి పోయి రిజర్వేషన్లు చేయక ఒకవేళ ఎలక్షన్లకు వెళితే కచ్చితంగా మా బీసీ కులాలు అంతప్రతి గ్రామంలో ఎక్కడికక్కడ లెక్కపెట్టనని నామినేషన్లు ఒక్కొక్క ఊర్లో ఒక్కొక్క పోస్టుకు 200 నామినేషన్లు వేస్తామని కచ్చితంగా హెచ్చరిస్తున్నాం. మరొకసారి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అని కోరారు.అదేవిధంగా బిజెపి పార్టీకి కూడా బాధ్యత ఉందని అన్నారు రాష్ట్రపతి దగ్గర బిల్లు ఉన్నది పార్లమెంట్లో బిల్లు ఆమోదింపజేసి 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు న్యాయం చేయాలని వారన్నారు. మరి ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు.

# చౌరస్తాను అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పోతుంది

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, జూన్ 21, (నగరనిజం) : చౌరస్తాను అభివృద్ధి చేస్తే చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు రహదారిపై వాహనాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారుమహేశ్వరం మండల పరిధిలోని మన్ సాన్ పల్లి చౌరస్తా అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారి విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మరియు ట్రాఫిక్ నియంత్రణ కోసం చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తన లక్ష్యం అన్నారు అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలన్నారు. పక్కా రోడ్డు, సౌకర్యవంతమైన ఫుట్‌పాత్, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. స్థానికప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయితే ట్రాఫిక్ భారాన్ని తట్టుకునేలా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ నాయకుడు రవీందర్ ఆకస్మిక మృతి



ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల నాయకుడు, దండుమైలారం సింగిల్ విండో డైరెక్టర్ దేవదాసు రవీందర్ ( 48 ) ఆకస్మికంగా మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తీవ్రమైన గుండెపోటుతో కన్నుమూశారు. తెలుగుదేశం పార్టీ నుండి అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అనుచరుడిగా పనిచేసిన రవీందర్, మంచిరెడ్డితోపాటే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దండుమైలారం వార్డు సభ్యుడిగా గతంలో పనిచేసిన ఆయన ప్రస్తుతం సొసైటీ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. రవీందర్ ఆకస్మిక మృతి పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిజాయితీగా ప్రజల కోసం నిబద్ధతతో పార్టీ కోసం పని చేసిన మంచి నాయకుడిని కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, ఎంపిపి కృపేష్, మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, సొసైటీ చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈశ్వర్ తదితరులు అంత్యక్రియలకు హాజరై నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. రవీందర్ కు భార్య, కూతురు ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు చీమల జగన్నాథం, పొన్నాల కృష్ణ, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, మైసయ్య, మంగ ఐలేష్, బాలు యాదవ్, పొన్నాల జగదీష్, డాక్టర్ లింగం, ఉక్కుల బాష, మాజీ ఉప సర్పంచ్ హర్షవర్ధన్ రెడ్డి, ప్రకాశ్ రావు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# మనవరాలితో కలిసి సత్తయ్య యోగాసనాలు



ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : టీజీక్యాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తన మానవరాలితో కలిసి యోగాసనాలు వేశారు. తుర్కయంజాల్ లోని తన నివాసంలో 11వ అంతర్జాతీయ యోగా డే జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ.. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగాతో శరీరం, మనసు, ఆత్మ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. యోగా చేయండి, ఒత్తిడిని తగ్గించండి, ఆనందంగా జీవించండని సత్తయ్య సూచించారు. అనంతరం మనవరాలిని అభినందించారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి,జూన్21 (నగరనిజం): అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ డెకథ్లాన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలోముఖ్య అతిథిగాపాల్గొన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ యోగ ప్రాముఖ్యతను తెలియజేసి,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని మాజీ మేయర్ అమర్ సింగ్ తెలిపారు.ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండిశ్రీనివాస్,డెకథ్లాన్ స్టాఫ్,స్థానిక విద్యార్థులు, పీర్జాదిగూడ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేగుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలు ముఖ్య అతిథిగా మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్,

- యోగ మాస్టర్ బుయ్యని సాగర్ గౌడ్, పర్యవేక్షణలో విద్యార్థులకు గ్రామస్తులు








షాద్నగర్ ప్రతినిధి జూన్ 21 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యలు యోగాను ఉద్దేశించి పలు విషయాలను వివరించారు.పాఠశాల పిటి సార్ గోపాల్ సింగ్ పలు ఆసనాలు వేసి వేదిక పై ఉన్న విద్యార్థులకు,ముఖ్యాతిధులకు నేర్పించారు వారు వారి నిజజీవితం లో యోగ వలన కలిగిన లాభాలను తెలియజేశారు.తరువాత గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు అనిల్ రెడ్డి మరియు స్థానిక రామాలయం పూజారి ప్రభుత్వ పాఠశాల శ్రేయోభిలాషి కాంత్ అయ్యగారు జ్యోతిని వెలిగించి ప్రసంగించారు అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచారు.ఈ కార్యక్రమంలో చేగుర్ గ్రామంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, యోగా మాస్టర్ డాక్టర్ సాగర్ గౌడ్, సోల్వెట్ శేఖర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, ఎర్రోళ్ల జంగయ్య, అన్నారం రాజు గౌడ్, ఎస్ శ్రీనివాస్ గౌడ్, కావాలి సత్తయ్య, మంగలి చంద్రమౌళి, ఆర్ శ్రీనివాస్ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, ఆర్ ప్రభాకర్ గౌడ్ మంగలి శ్రీను, మారేపల్లి ఆంజనేయులు, గ్రామస్తులు ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు..

# నూతన మంత్రులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన

- మహబూబ్ నగర్ అభివృద్ధికి సహకరించాలి కోరిన
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





మహబూబ్ నగర్ జిల్లా : నగర నిజం జూన్ 21 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నూతన మంత్రులను కోరారు. సచివాలయంలో మంత్రులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర కార్మిక, ఉపాధి, మైనింగ్, మరియు ఫ్యాక్టరీల శాఖా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ని , షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమ శాఖా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ వెనకబడిన ప్రాంతమని మా ప్రాంతాభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని ఆయన మంత్రులను కోరారు. ఎమ్మెల్యే తో పాటు పాటు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



హైదరాబాద్ : నగర నిజం జూన్ 21 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)హైదరాబాద్ సచివాలయంలో నూతనంగా మంత్రి పదవి చేపట్టిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్చర్ల శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని శనివారం నాడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంనికి మీకున్న మంత్రి బాధితులు మా నియోజకవర్గానికి మీ యొక్క సేవలు అందించాలని అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు ఆయన తోపాటు . జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేడు జిల్లా ఆసుపత్రి ప్రాంతంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

- జిల్లా ఆసుపత్రిలో నిరంతర విద్యుత్తు సరఫరా చేసేందుకు చర్యలు
- మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్ బాబు.

మెదక్ బ్యూరో/ నగర నిజం తేదీ : 21-06-2025..జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని జంబికుంటలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన పనులు చేసే నేపథ్యంలో ఆసుపత్రి పరిధిలోని జంబికుంట, ఇందిరాకాలనీ, ఇందిరాపురి కాలనీ, మిలటరీ కాలనీ ప్రాంతాల్లో నేపథ్యంలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్బాబు, మెదక్ పట్టణ ఏఈ నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. .జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రికి నిరంతరాయంగా ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్తు అందించేందుకు అవసరమైన పనులు చేపడుతున్నందున అంతరాయం ఉంటుందని ఈ విషయంలో ఆయా ప్రాంతాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ నవీన్ కోరారు.

# రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 2,53,020 మంది రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ బ్యూరో/ నగర నిజం, 21 జూన్ -2025 రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని చెప్పారు.. ఎన్ని ఎకరాల భూమి ఉంటే (సాగుకు యోగ్యమైనది), అన్ని ఎకరాలకు రైతు భరోసా అందిస్తున్నారు. రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 2,53,020 మంది రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





మహబూబ్ నగర్: నగర నిజం జూన్ 21(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) మహబూబ్నగర్ జిల్లాలో నీ పలు శుభకార్యాలకు ఆహ్వాన మేరకు శనివారం రోజున పాల్గొన్న ఫత్తేపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ హుస్సేన్ వివాహా రిసెప్షన్ స్థానిక క్రౌన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహబూబ్నగర్ పట్టణంలో గోల్డ్ జేజేఆర్ ఫంక్షన్ హాల్ లో కైసర్ ఆహ్వాన మేరకు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది , ఎమ్మెల్యే తో పాటు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, పాండు, నరేష్ గౌడ్, ఫయాజ్, అవేజ్, అజ్మత్ అలి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అశ్వాక్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ బ్యూరో/ నగర నిజం, 21 జూన్ -2025 క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలిని పొందవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం పురస్కరించుకుని శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో గల ఇందిరా గాంధీ స్టేడియంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఎంహెచ్వో డాక్టర్ శ్రీరామ్, యువజన క్రీడల నిర్వహణ అధికారి వై దామోదర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పతంజలి, వశిష్ట యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, లతో కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొని .యోగా అభ్యాస కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభిచారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు.. యోగా గురువు రవి అధికారులతో ఆసనాలు చేయించారు.పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. అనంతరం కలెక్టర్ యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. అనంతరం వశిష్ట యోగ సంస్థ ద్వారా ఆరోగ్యకరదీపిక, యోగా సాధన పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు క్రీడాకారులు క్రీడాభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 3.28 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ 355.80 కోట్లు జమ

- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్.



మెదక్ బ్యూరో/ నగర నిజం:తేదీ 21.06.2025 శనివారం, సంగారెడ్డి జిల్లా.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతుల ఖాతాలలో నిధుల జమ కార్యక్రమం జిల్లాలో వేగంగా సాగుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 3,28,648 మంది రైతుల ఖాతాలో రూ: 355.80 కోట్ల రూపాయలు జమ అయినట్లు ఆయన తెలిపారు. శనివారం ఈ నెల 21వ తేదీన ఒకే రోజులో జిల్లాలోని 15,769 మంది రైతుల ఖాతాలలో రూ.57.37 కోట్ల రూపాయల నిధులు జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. దీంతో జిల్లాలోని రైతులు చురుకుగా విత్తనాల కొనుగోలు, ఎరువుల కొనుగోలుకార్యక్రమాలతోపాటు ఇతర ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన వ్యవసాయ పనులు ఉత్సాహంగా చేపడుతున్నారు అని తెలిపారు. పెట్టుబడి డబ్బులు సకాలంలో అందడంతో రైతులు నాణ్యమైన విత్తనాల కొనుగోలు తో పాటు ముందస్తుగా పంట సాగుకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఎరువులు విత్తనాల కొనుగోలు సమయంలో వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు పొందిన ఎరువుల డీలర్లు విత్తనాల డీలర్ల వద్ద ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయాలని అందుకు సంబంధించిన రసీదులను జాగ్రత్తగా పరుచుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి, శివ ప్రసాద్, జిల్లాలోని రైతులకు సూచించారు.

# ఆదం భరత్ కుమార్ ఆధ్వర్యంలో పహాడి హనుమాన్ దేవాలయ కమిటి, రామ మందిరం దేవాలయ కమిటి, వేములవాడ మరియు కొండగట్టు దేవాలయాలతీర్థ యాత్ర..






నగర నిజం, సికింద్రాబాద్, జూన్ 21: సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు, సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు, ప్రజల సంక్షేమం కోసం, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,సికింద్రాబాద్ నియోజకవర్గం, అడ్డగుట్ట డివిజన్,పహాడి హనుమాన్ మరియు శ్రీరామ మందిరం దేవాలయాల కమిటీలు ఆదం భరత్ ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న దేవాలయాలు సందర్శించి, సికింద్రాబాద్ ప్రజలందరూ క్షేమంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే ఈనెల 28వ తారీఖున ఆదం సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఉన్నందున ఆభగవంతుడు ఆయనను ఆయురారోగ్యంతో సికింద్రాబాద్ ప్రజల్లో ఉండాలని ఈయొక్క యాత్ర చేపట్టడం జరిగింది.సికింద్రాబాద్ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో దేవాలయాలన్నికమిటీలు వేసి అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సమన్వయ కర్త రామిల్ల రాము, పహాడి హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు మూర్తి, లలిత్ కుమార్, విష్ణు, విట్టల్, విజయలక్ష్మి, శ్రీరామ మందిరం చైర్మన్ ఇ. బి. రాజారావు, కమిటీ సభ్యులు దొమ్మాటి శివకుమార్,సంతోష్ చారి, జగదీష్,శంకర్,శైలజ, మరియు ప్రతాప్,ధరమ్, వినోద్,శ్రీను,దుర్గ, నాగమణి తతిదరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.డిజీ స్కూల్ లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకులు





నగర నిజం, సికింద్రాబాద్, జూన్ 21:బోడుప్పల్ లోని ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో 11వ అంతర్జాతీయో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించారు. శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ప్రతీ ఒక్కరూ యోగసనాలను వేయాలని పాఠశాల ప్రిన్సిపల్ బి.ఎన్.ఎల్.శిరీష అన్నారు. యోగా అనేది ఒక శాస్త్రీయ ప్రక్రియ అని దీనిని కుల, మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ యోగ సాధన చేయాలన్నరు. ముఖ్యంగా విద్యార్థులు యోగసాలను అభ్యసించడం వల్ల క్షమ శిక్షణ అలవడుతుందని చెప్పారు. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన విలువైన బహుమతుల్లో యోగా ఒకటని ఆమె పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి నల్లూరి కామాక్షి యోగా వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులతో పాటుగా అద్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గచ్చిబౌళి స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆయుష, ఆరోగ్యశాఖలు ఘనంగా నిర్వహించాయి.





( నగర నిజం ) జూన్ 21 నగర నిజం ప్రతినిధి శీను,ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్పోర్ట్స్ మినిస్టర్ వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు ఇతర ప్రముఖులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 5 వేల మందికిపైగా పాల్గొని యోగా చేశారు.ఈ సందర్భంగా మంత్రి గారి స్పీచ్ పాయింట్స్: ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా.ప్రపంచానికి ఈ వరాన్ని అందించిన గురువు, మహర్షి పతాంజలి గారిని ఈ సందర్భంగా మనందరం స్మరించుకోవాలి.ఆయన అందించిన అష్టాంగ యోగా విద్యలే, నేటి యోగాకు ప్రాణాధారం.యోగా అనేది కేవలం వ్యాయామానికి సంబంధించింది కాదు.శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసే అద్భుతమైన సాధనం యోగా.ప్రస్తుతమున్న ఉరుకుల పరుగుల జీవన శైలితో బీపీ, షుగర్, కేన్సర్లు, కిడ్నీ సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి.కోట్లు సంపాదించేవారికి కూడా ప్రశాంతత ఉండడం లేదు.ఈ సమస్యలన్నింటికీ యోగా చక్కని పరిష్కార మార్గం.ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి.యోగా చేయడానికి కావాల్సిందల్లా సంకల్పం, మంచి గురువు.రోజూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాతంత, శారీరక దృఢత్వం, ఏకగ్రత పెరుగుతాయి.ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసేందుకు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో చర్యలు తీసుకుంటున్నాం.యోగాను ప్రోత్సహించేందుకు 630 మంది యోగా గురువులను నియమించడం జరిగింది.మరో 264 మంది యోగా గురువుల నియామక ప్రక్రియ కొనసాగుతోంది.హెల్త్ సబ్సెంటర్లలో రోజూ ఉదయం యోగా క్లాసులు నిర్వహిస్తున్నాం.గతేడాది కాలంలో కొత్తగా 5 లక్షల మందికి యోగా నేర్పించాం.అన్ని విద్యా సంస్థల్లో యోగా నేర్పించేలా ప్రోత్సహిస్తున్నాం.నేచురోపతి మరియు యోగిక్ సైన్సెస్లో పీజీ కోర్సును అందుబాటులోకి తీసుకొస్తున్నాం.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ద్వారా ప్రజలకు యోగాను చేరువచేస్తాం.

# శ్రీ మాణిక్ ప్రభు మందిర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం



(నగర నిజం )జూన్ 21 నగర నిజం ప్రతినిధి శ్రీను, సంగారెడ్డి జిల్లా,జహీరాబాద్ శ్రీ మాణిక్ ప్రభు మందిర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా ఓంకారం గణపతి గౌరీ గాయత్రీ మహా మృత్యుంజయ మంత్రంతోపాటు హనుమాన్ ప్రార్థన శ్రీరామ ప్రార్థన హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠ స్తోత్రం హనుమాన్ భజన ఇతర దేవతల భజన హిందూ ధర్మంపై చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు పాల్గొన్నారు జహీరాబాద్ శివశక్తి మండల అధ్యక్షులు వై సంగమేశ్వర్ సలహాదారు నర్సింలు కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుచ్చయ్య సార్ కౌలాస్ రాజకుమార్ అంబన్న కాలనీ వాసులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు

నగరనిజం

22 ఆదివారం,జూన్,2025

# హయత్ నగర్‌లో ప్రెస్టేజ్ ఎక్స్ క్లూజివ్ షోరూం ఘనంగా ప్రారంభం










హయత్ నగర్, జూన్ 21 (నగర నిజం) :హయత్ నగర్ మెయిన్ రోడ్డుపై బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలోని ఉగాది కాంప్లెక్స్ లో ప్రెస్టేజ్ ఎక్స్క్లూజివ్ షోరూమ్ ను శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ షోరూం ప్రారంభ కార్యక్రమాన్ని శరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, "ఇల్లు అనేది ఒక్క నిర్మాణమే కాదు, ప్రతి వస్తువు జీవితాన్ని సులభతరం చేసే సాధనం. అలాంటి అవసరాలను తీర్చడంలో ప్రెస్టేజ్ పాత్ర ఎంతో గొప్పది. ఈ షోరూమ్ ద్వారా గృహ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తారని ఆశిస్తున్నాను. నాణ్యతపై నమ్మకంతో వినియోగదారులకు తక్కువ ధరలకే అత్యుత్తమ ఉత్పత్తులు లభించటం ఎంతో హర్షకరం" అని అన్నారు.నిర్వాహకుడు శరత్ బాబు మాట్లాడుతూ, "హయత్ నగర్ ప్రాంత ప్రజలకు ప్రెస్టేజ్ ఉత్పత్తులు సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఈ ఎక్స్క్లూజివ్ షోరూమ్ ని ఏర్పాటు చేశాం. మా వద్ద ప్రెషర్ కుక్కర్లు, ఫ్రై ప్యాన్లు, ఎయిర్ ఫ్రేయర్లు, కన్సీ టబుల్ హబ్ స్టవ్‌లు, అలాగే ఇంటికి అవసరమైన అన్ని రకాల ప్రెస్టేజ్ గృహోపకరణాలు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నాం. పాత వస్తువులను మార్పిడి చేసుకుని కొత్తవి తీసుకునే అవకాశంగా చేంజ్ ఆఫర్' కింద 60 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. అదనంగా, ఈఎంఐ సౌకర్యం కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంది" అని వివరించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానికులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. షోరూమ్ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప , తదితరులు పాల్గొన్నారు.





# దేవరకద్ర నియోజకవర్గంలో మిసైల్ యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

- 8 వేల మందికి ఉపాధి అవకాశాలు
- దేశంలోనే మూడో డిఫెన్స్ కారిడార్



మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం జూన్ 21 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) దేవరకద్ర నియోజకవర్గంలో ఇటీవల ఎమ్మెల్యే జియంఆర్ తో కలసి డిఫెన్స్ ఆఫీసర్ల పర్యటనమిసైల్ యూనిట్ ఏర్పాటుతో స్థానికంగా 8 వేల మందికి ఉపాధి అవకాశాలు దేశంలో ఎన్నో రాష్ట్రాలు, రాష్ట్రంలో ఎన్నో నియోజకవర్గాలు ప్రతిష్టాత్మకమైన సంస్థను ఏర్పాటు చేయాలని పోటీపడ్డ అలుపెరుగని నాయకుడు ఎమ్మెల్యే జియంఆర్ కృషి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తో దేవరకద్రలో ఏర్పాటు కానున్న మిసైల్ యూనిట్.తెలంగాణలో బ్రహ్మోస్ ?మిసైల్ తయారీ యూనిట్, డిఫెన్స్? కారిడార్?ఏర్పాటు కాబోతోంది. దీనిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి వచ్చింది. మిస్సైల్ యూనిట్ ను మహబూబ్?నగర్? జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్?రెడ్డి బ్రహ్మోస్? జనరల్ డైరెక్టర్, డీఆర్డీవో ఆఫీసర్లను కోరారు.. ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తి మేరకు ఇటీవల డీఆర్డీవో ఆఫీసర్లు దేవరకద్రలో పర్యటించి, ఇక్కడ యూనిట్ ఏర్పాటుకు వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు, హైదరాబాద్, శంషాబాద్?ఎయిర్?పోర్ట్?కు దగ్గరగా బెంగళూరుకు నేషనల్ ?హైవే-44 రోడ్డు కనెక్టివిటీ ఈజీగా ఉన్నట్లు ఆఫీసర్లు స్పష్టం చేశారు..!దాదాపుగా రెండు సెంటర్లను ఇక్కడే స్థాపించే అవకాశం రావడం ద్వారా దేవరకద్ర ప్రపంచ పటంలోకి ఎక్కబోతుండడం, సుమారు 6 వేల నుంచి 8 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉండడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్) దూరదృష్టి, నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధి, అంకితభావం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం స్టేట్ వైస్ చైర్మన్‌గా గంట శ్రావణ్ కుమార్ నియామకం



హైదరాబాద్, జూన్ 21 (నగర నిజం):తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం స్టేట్ వైస్ చైర్మన్‌గా గంట శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నగరి గారి ప్రీతం స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా గంట శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ మీద ఉన్న నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గ అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ అచ్యుత్ రమేష్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరు చిరంజీవి, మైనార్టీ డిపార్ట్మెంట్ డిస్టిక్ కన్వీనర్ ఎండి జాకీర్, ఎల్బీనగర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్వాల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# "ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి"

## బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లమాస మధుసూదన్ గౌడ్ డిమాండ్



బోడుప్పల్ , జూన్ 21 (నగర నిజం):మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని, అటవీ ప్రాంతాల్లో మోహరించిన పారామిలిటరీ బలగాలను ఉపసంహరించుకోవాలని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లమాస మధుసూదన్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆయన వెల్లడించిందేవైతే, మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించినప్పటికీ, వారిపై కాల్పులు జరపడం హీనమైన చర్యగా అభివర్ణించారు. సమస్యను శాంతియుత మార్గంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా పేర్కొన్నారు.శాంతిని కోరే ప్రభుత్వంగా కేంద్రం వ్యవహరించాలి గాని, కాల్పులతో భయం కలిగించే విధంగా చర్యలు తీసుకోవడం సమాజానికి ప్రమాదకరమని అన్నారు. జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపేలా కొనసాగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా ఆదివాసీ ప్రజలు, రైతులు, పల్లెల్లో నివసిస్తున్న అమాయకులు తీవ్రంగా భయపడుతున్నారని మధుసూదన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.కర్రెగుట్టలు, వరంగల్, భద్రాద్రి ప్రాంతాల్లో ఇప్పటికే సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు పెద్ద ఎత్తున మోహరించబడ్డాయని, తక్షణమే వాటిని వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఒకవైపు చర్చల ప్రతిపాదన చేస్తూ మరోవైపు మావోయిస్టులను అణచివేయడానికి ఆపరేషన్లు చేయడం ద్వంద్వ ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు. మావోయిస్టులపై తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి, చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# లక్ష్య సాధన కోసం బీసీల ఐక్యత అవసరం: పెద్దవూర బ్రహ్మయ్య




హైదరాబాద్, జూన్ 21 (నగర నిజం):బీసీలను చైతన్యవంతులు చేయడం, ఐక్యంగా ముందుకు నడిపించడం మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు.రాజకీయాలకు అతీతంగా బీసీలను ఐక్య పరచడం ద్వారా హక్కుల సాధన దిశగా పయనించేందుకు మాస్ పనిచేస్తోందని తెలిపారు. ఏప్రిల్ 15న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మాస్ అభిర్భావ సభ విజయవంతంగా నిర్వహించామన్నారు.బీసీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు గ్రామం స్థాయి నుంచి మండలాల వరకు చైతన్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. బీసీలు ఇప్పుడు తమ హక్కుల కోసం అడిగే స్థాయికి వచ్చారని, ఇది శుభ సూచకమని పేర్కొన్నారు.అగ్రకుల నాయకుల వెనకాల తిరిగే అలవాటు నుండి బీసీలు బయటపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని చాటాలని సూచించారు. పూర్వకాలంలో బీసీలు చక్రం బండికి పరిగెత్తేవారని, ఇప్పుడు కారులకు వెనకాల పరుగులు తీస్తున్నారన్న ధోరణి మారాలని చెప్పారు.రేపు జరగనున్న తొలి కార్యవర్గ సమావేశానికి 54 మంది సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సుదర్శన్, యాదగిరి, దశరథ, అంజి, రాములు, పెంటయ్య, శివలింగం, మధు, రాము, కృష్ణ, మల్లికార్జున్, శంకర్, సత్యనారాయణ, దేవి ప్రసాద్, సత్తయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ పభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




హయత్ నగర్, జూన్ 21 (నగర నిజం) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నందు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని వ్యా యామ విద్య విభాగం, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో " అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని " నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకుల చేత కళాశాల అధ్యాపకులు మరియు నిత్య యోగా సాధకులు నక్క నరసింహ, డా.నోముల వెంకటేశ్వర్లు నిత్యజీవితంలో యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ రకాల యోగా ఆసనాలను సాధన చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు మాట్లాడుతూ నిత్య యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఈ.యాదగిరి రెడ్డి, డా.ఎస్.శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఏ.యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ డా.కె. అనిత, లైబ్రేరియన్ డా.ఎ. దుర్గాప్రసాద్ మరియు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# బస్సు సర్వీస్ పునరుద్ధరణ కోసం మిధాని డిపో మేనేజర్‌కు వినతిపత్రం



తుర్కయంజాల్, జూన్ 21 (నగర నిజం):బస్సు సర్వీస్ పునరుద్ధరణ కోసం మిధాని డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మిథాలీ డిపో మేనేజర్ జగన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కరాడి శ్రీలత మాట్లాడుతూ, "గతంలో సంఘీ నగర్ నుంచి ఉమెన్స్ కాలేజ్ (కోటీ) వరకు నడిచే 293ఎస్ బస్సు సేవలు కొనసాగాయి. అయితే గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ సర్వీస్ నిలిపివేయబడింది. ఈ నిర్ణయం వల్ల సంఘీ నగర్, తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లోని రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఇప్పుడు వారు ఎల్బీనగర్ మీదుగా తిరుగులాడాల్సిన పరిస్థితి ఏర్పడింది," అని తెలిపారు.ఈ నేపథ్యంలో 293ఎస్ బస్సును తిరిగి ప్రారంభించాలని డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే స్థానికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.డిపో మేనేజర్ జగన్ సమస్యను గమనించామని, త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెన్నోజు శ్రీకాంతాచారి, తుళ్ల శంకరయ్య గౌడ్, నల్ల మల్లారెడ్డి, బండారు దానయ్య, పండుగల రాము, పుట్టల దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



రంగారెడ్డి, జూన్ 21 (నగర నిజం):దేశవ్యాప్తంగా జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జీహెచ్ఎంసీ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమ జ్వాల రగిలించనున్నారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమలు పరిచే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక హక్కులను బలహీనపరిచే విధంగా ఈ కొత్త కోడ్లు రూపొందించారని అన్నారు.కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే ఈ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ, జూలై 9న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో రంగారెడ్డి జిల్లాలోని మున్సిపల్ కార్మికులు ఒక్కజట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# హయాత్ నగర్ కోర్టులో శుక్రవారం యోగ




హయాత్ నగర్ , జూన్ 21 (నగర నిజం):ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో శుక్రవారం యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి మీ స్టేట్ గోపిక నాగస్రావ్య జడ్జి అధ్యక్షత వహించారు. యోగా వల్ల శరీరానికే కాకుండా మనసుకు కూడా శాంతి కలుగుతుందని, ఇది ఒక్కరోజు కాదు ప్రతి రోజూ చేయడం వల్ల జీవితంలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు.ఈ యోగ కార్యక్రమంలో యోగ గురువు భావన శ్రీనివాస్ శారీరక, మానసిక ఆరోగ్యంపై ఆధారితంగా యోగాసనాలు చేయించడం ద్వారా ఉపయోగాల గురించి వివరించారు. కోర్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ మూఢం ప్రభాకర్, జనరల్ సెక్రటరీ బండి నరేష్, వైస్ ప్రెసిడెంట్ మేకల సతీష్, కార్యవర్గ సభ్యులు, ఇతర అడ్వకేట్లు, కోర్టు సీనియర్ సూపరింటెంట్ దారా రాములు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతినిత్యం కొద్దిసేపు అయినా యోగా చేయడం ద్వారా సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనశైలి ఏర్పడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఆలూరు హై స్కూల్ లో యోగా దినోత్సవం



రాయికల్ జూన్ 21( నగర నిజం ) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దీ నొచ్చావని పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయలు కలిసి యోగ ది నొచ్చావని ఘానంగా జరుపుకొన్నారు.యోగసనలు వేయడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనా లను ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ వివారెంచారు. ఈకార్యక్రమములో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రేరణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కి
## టీ కాఫీ మేకర్ మొరిశెట్టి సంతోష్ కుమార్ అందచేత



వివేకానంద నగర్, జూన్ 21, నగర నిజం:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద నగర్ కాలనీలోని ప్రేరణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో భాగంగా సమాజం పట్ల సేవాభావం కలిగిన మొరిశెట్టి సంతోష్ కుమార్ ప్రముఖంగా పాల్గొని పెద్దల సౌకర్యార్థం టీ కాఫీ మేకర్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పెద్దల ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను కాపాడటంలో యోగాసనాలు కీలకపాత్ర పోషిస్తాయి. అందరూ ప్రతి రోజూ యోగాను తమ జీవనశైలిలో భాగంగా మార్చుకోవాలి. అలాగే పెద్దల కోసం చిన్న సహాయాన్నైనా చేయడం మన సమాజ బాధ్యత" అని పేర్కొన్నారు.సినియర్ సిటిజన్లు ఈ కార్యానికి హర్షం వ్యక్తం చేస్తూ, తమను గుర్తించి సదరు పరికరాన్ని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం పెద్దలతో సంతోష్ కుమార్ స్నేహపూర్వకంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమం సీనియర్ సిటిజన్లలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.

# (ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ)లో యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, జూన్ 21 (నగర నిజం):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత వ్యవసాయ పరిశోధన మండలి – వాతావరణ అనుకూల వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్–సీఆర్ఐడీఏ)లో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది "ఒక భూమి కోసం యోగా ఒక ఆరోగ్యం" అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.ఈ సందర్భంగా యోగా బాధ్యత అధికారి డాక్టర్ సిఎన్ అన్షిదా బీవి కార్యక్రమానికి హాజరైన వారిని స్వాగతించి, యోగా ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కోటిలోని గాంధీ జ్ఞాన్ మందిరానికి చెందిన యోగా గురువులు కిషోర్ మిశ్రా, ఆర్తి మిశ్రా యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు వివిధ యోగా ఆసనాలు, శ్వాస నియంత్రణ పద్ధతులు ప్రదర్శించి వాటి లాభాలను వివరించారు. పాల్గొన్నవారు వారి సూచనల మేరకు యోగా సాధనలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమగ్ర మౌలిక పరిశోధన పథకం సమన్వయకర్త డాక్టర్ ఎస్.కే బాల్, యోగా మన దినచర్యలో భాగం కావాలని సూచించారు. యోగా వల్ల కీళ్ల చలనం, శరీర అవగాహన, కండరాల బలానికి తోడ్పాటు, రోగ నిరోధక శక్తి పెరుగుదల, గుండె ఆరోగ్యం మెరుగుదల, దీర్ఘకాలిక నొప్పుల నివారణ వంటి అనేక లాభాలున్నాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, సాంకేతిక, పరిపాలనా, సహాయ సిబ్బంది, హైదరాబాదు వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు కలిపి సుమారు 100మంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ అన్షిదా బీవి ధన్యవాదాలతో ముగించారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 ని భారతీయ భూవైజ్ఞానిక సర్వే (జి.యస్.ఐ.) సంస్థ బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్ కార్యాలయంలోవారి కార్యాలయంలో జరుపుకున్నారు



హైదరాబాద్, జూన్ 21 (నగర నిజం): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025 జూన్ 21, 2025న హైదరాబాద్‌లోని బండ్లగూడ–నాగోల్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను డిప్యూటీ డైరెక్టర్ జనరల్ విభాగ అధిపతి డాక్టర్ ఎల్.పి సింగ్, జి.యస్.ఐ శ్రీ. ఎస్. ఎన్ మహాపాత్ర, డి.డి.జి., డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, అధికారులు మరియు సంస్థ ఉద్యోగుల సమక్షంలో ప్రారంభించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025 యొక్క నేపథ్యం: ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా.డాక్టర్ ఎల్.పి. సింగ్, రోజువారీ జీవితంలో యోగా పాత్రను తన ప్రసంగం లో నొక్కి చెప్పారు. 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యం: ఒకే భూమి, ఒకే ఆరోగ్యం అనే అంశాన్ని ఆయన అనర్గళంగా వివరించారు. యోగా యొక్క పరివర్తన శక్తి వ్యక్తుల శ్రేయస్సును ఎలా పెంచుతుందో మరియు సామరస్యపూర్వక సమాజానికి ఎలా దోహదపడుతుందో ఆయన వివరించారు. యోగా అందరికీ, అన్ని జాతులకు, అన్ని విశ్వాసాలు మరియు సంస్కృతులకు ఒకటని ఆయన నొక్కి చెప్పారు. యోగా నిజంగా సార్వత్రికమైనది. ఒక వ్యక్తి యొక్క శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సుకు యోగా అవసరమని డాక్టర్ సింగ్ ప్రశంసించారు. యోగా అనేది ఒక జీవన విధానం, ఆలోచనలు మరియు చర్యలలో శ్రద్ధ వహించడానికి మార్గం, తనతో, ఇతరులతో మరియు ప్రకృతితో సామరస్యంగా జీవించడానికి ఒక మార్గం అని ఆయన అన్నారు. రోజువారీ జీవితంలో యోగా ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి చొరవ తీసుకున్న యువ ఐఐటి మాజీ విద్యార్థి శ్రీ సౌరభ్ బోత్రా ఉదాహరణను ఆయన ఉదహరించారు మరియు ఇప్పటివరకు 112 లక్షల మందికి పైగా యోగా నేర్పించడంలో ఆయన చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు.2025 జూన్ 11 నుండి 21 వరకు నిర్వహించిన యోగా కార్యక్రమాల గురించి శ్రీ ఎస్. ఎన్ మహాపాత్ర వివరించారు. 2025 జూన్ 11 నుండి 19 వరకు హైదరాబాద్‌లోని జి.ఎస్.ఐ కార్యాలయంలో సన్నాహక క్యాంపులతో ప్రారంభమైన ఈ కార్యక్రమం తర్వాత జూన్ 20న హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో గౌరవనీయులైన గనులు %ు% బొగ్గు మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మెగా 24 గంటల కౌంట్‌డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చేయడానికి మంగంపేట బారైట్స్ గని స్థలంలోని జియోహెరిటేజ్ సైట్ మరియు డ్రిల్లింగ్ క్యాంపులు మరియు ఫీల్డ్ శిక్షణా కేంద్రాలు మరియు జి.ఎస్.ఐ యొక్క అన్ని ఇతర ఫీల్డ్ క్యాంపులలో కూడా యోగా దినోత్సవం–2025 జరుపుకుంటున్నట్లు శ్రీ. మహాపాత్ర తెలియజేశారు.హైదరాబాద్‌లోని లోని కాకతీయ మల్టీ–పర్పస్ హాల్‌లో యోగా సాధన సెషన్‌లు జరిగాయి మరియు ఈ సెషన్‌లలో శ్రీ అజయ్ నిర్వాన్, డి.డి.జి, శ్రీ హెచ్.ఎం మిశ్రా, కార్యాలయ అధిపతి, శ్రీ అపుర్బా బెనర్జీ, పి.ఎస్.ఎస్ సహా మొత్తం 150 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో ఘనంగా యోగా దినోత్సవం

- ప్రతి దినం యోగ సాధన చేసుకుంటే ఆరోగ్యం మెరుగు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 21( ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు): వనపర్తి జిల్లాలోని శనివారం నాడు యోగ దినోత్సవం కావున ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, పని వత్తిడి వల్ల అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతి దినం యోగా భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మర్రికుంట గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. జిల్లా యోగా ప్రధాన కార్యదర్శి సుగుణ యోగాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారత దేశంలో మన పూర్వీకులు యోగ చేయడం జీవితంలో భాగంగా ఉండేదని, దీనిని 2014 లో భారత ప్రధాని జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా అమలు అయ్యేటట్లు చేశారన్నారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం పాటించడానికి కారణం జూన్ 21న సూర్య కాలం మిగతా రోజులకంటే ఎక్కువ సమయం ఉంటుందన్నారు. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తి కలుగుతుందన్నారు. అదేవిధంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్టు తెలిసిన, వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డా. మంజుశ్రీ , డా. ఒమర్ అలీ, డా. జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై వారం రోజులపాటు ప్రణాళిక ప్రకారంగా యువతకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం:సిద్దిపేట 21 జూన్ 2025. శనివారం ఐడీఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ 2025 కార్యచరణ పై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యం అనేది సమాజానికి ఒక చీడపురుగు లాంటిదని అన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులవుతారు కాబట్టి ఉన్నత పాఠశాల విద్యా స్థాయి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలపై ప్రధానంగా ఫోకస్ పెడుతూ ఈనెల 26వ తేదీ వరకు మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా ఒకరోజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు వేరువేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్స్ తదితర కాంపిటీషన్స్ నిర్వహించాలని, అన్ని విద్యా సంస్థలలో సమీప ప్రాంతాల పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖ అధికారులచే ఆయా విద్య సంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి విద్య సంస్థలో వాల్ పోస్టర్లు అంటించాలని, యువతను ఆకర్షించేలా మాదకద్రవ్యాల నియంత్రణపై యువకుల చేతనే స్లోగన్స్ రాయించాలని, చివరి రోజు 26 వ తేదీ విద్యార్థులతో జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీని నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి వక్తలచే పెద్ద ఎత్తున యువతకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ కాంత్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, అడిషనల్ డిఆర్డిఓ, విద్యా, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం లో అనుమానే హత్యకు దారి

- నిందితుడు రంగస్వామిని రిమాండ్ కు తరలింపు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన.డీఎస్పీ మొగులయ్య



గద్వాల జిల్లా: నగర నిజం జూన్ 21 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)జోగులాంబ గద్వాల జిల్లా,కేటీ దొడ్డి మండలం,పాతపాలెం గ్రామంలో ఈనెల 16న జరిగిన బోయ అనిత అనే మహిళ అనుమానస్పద మృతిలో అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.కేసుకు సంబంధించి డీఎస్పీ మొగులయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటిదొడ్డి మండల,పాతపాలెం గ్రామానికి చెందిన అనిత, రంగస్వామి మధ్య గత కొద్దిరోజులుగా అక్రమ సంబంధం నడిచేదని ఈ మధ్య కాలంలో అనిత తీరులో మార్పు గమనించిన రంగస్వామి అనితను అనుమానించి అనిత గొంతు నులిమి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించాడని డిఎస్పీ తెలిపారు. కేటీ దొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టగా రంగస్వామిపై అనుమానం రాగ పోలీసులు రంగస్వామిని విచారించగా అనితను తనే హత్య చేసినట్టు అంగీకరిచ్చినట్టు దీంతో రంగస్వామిని అరెస్ట్ చేసి శనివారం రోజున రిమాండ్ కు తరలిస్తునట్టు డీఎస్పీ మొగులయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను మరియు కేటి దొడ్డి ఎస్ఐ బిజ్జ శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది ఉన్నారు.

# త్యాగరాయ నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఘనంగా శ్రీవారి కల్యాణం






నాగోల్/నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి త్యాగరాయ నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం లో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విరుపాక్ష విద్యారణ్య స్వాముల వారి ఆధ్వర్యంలో కాలనీవాసుల సహకారంతో నిర్వహిస్తున్నటువంటి 28వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం నాడు శ్రీవారి కళ్యాణం ఎంతో కనుల పండుగగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. తర్వాత అన్నప్రసాద వితరణ, సాయంత్రం నాదస్వర కచేరి ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఇంకా రెండు రోజులు విశేషమైన పూజలు ఉంటాయని అన్నారు. కావున భక్తులు కాలనీ వాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం
22 ఆదివారం,జూన్,2025

# ఆస్తులు కాదు ఆరోగ్యం పై దృష్టి పెట్టండి - అహెూబిల రామానుజ జీయర్ స్వామి

- సమతా మూర్తి కేంద్రం వద్ద ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు
- యోగాసనాలు వేసిన వేద పండితులు, ఆశ్రమం సిబ్బంది,తో పాటు జీమ్స్ ఆస్పత్రి సిబ్బంది, భక్తులు
- యోగాసనాలతో పులకించిన సమతా మూర్తి కేంద్రం












రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):పాశ్చాత్య పోకడలతో ఆరోగ్యపై అశ్రద్ధ వహించడం మంచిది కాదని అహెూబిల రామానుజ జీయర్ స్వామి ప్రజలను హెచ్చరించారు. ప్రజలు ఆస్తులను కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. శనివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ సమతా మూర్తి కేంద్రం వద్ద యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయ వేద పండితులు, భక్తులతో పాటు జిమ్స్ ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. మరోవైపు శ్రీ అహెూబిల జీయర్ స్వామి సైతం భక్తుల తో కలిసి యోగాసనాలు వేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా వేడుకల తో సమతా మూర్తి ప్రాంగణం పులకించిపోయింది. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ అహెూబిల జీయర్ స్వామి... ప్రజలు దైనందిన జీవితంలో తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. పాశ్చాత్య పోకడలతో జంక్ ఫుడ్ కు అలవాటు పడుతుండటంతో చలం రోగాలను కొని తెచ్చుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉరుకుల... పరుగుల జీవితంలో మానవుడు డబ్బులతోపాటు జబ్బులు కొని తెచ్చుకుంటున్నాడని అహెూబిల జీయర్ స్వామి వాపోయారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ఒత్తిడి, మానసిక రుగ్మతలను తగ్గించుకోవడానికి యోగా ఒక్కటే మార్గమని అహెూబిల జీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే యోగాను ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం ఫలితంగా ప్రపంచ దేశాలన్నీ యోగాను పాటిస్తున్నాయని, ఇది భారతదేశానికే గర్వకారణం అని అహెూబిల జీయర్ స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగాసనాలతో ఆకట్టుకున్న పలువురికి అహెూబిల జీయర్ స్వామి పురస్కారాలు అందజేశారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆయన మంగళ శాసనాలు అందజేశారు.



# శంషాబాద్ ఎస్.ఆర్.డి.జి స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- యోగాసనాలతో అలరించిన చిన్నారులు







రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ లోని ఎస్.ఆర్.డి.జి స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ఎస్.ఆర్.డి.జి స్కూల్ ప్రిన్సిపాల్ నలంద ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనుభవజ్ఞులైన యోగా మాస్టర్ల చేత విద్యార్థులకు యోగా విన్యాసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. వివిధ భంగిమలతో యోగాసనాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్కూల్ ప్రిన్సిపాల్ నలంద.... విద్యార్థులందరికీ 11వ ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో మానవుడు అనేక ఒత్తిళ్లతో సతమతమవుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఒత్తిడి కారణంగా మానసిక ప్రశాంతత లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ అనునిత్యం యోగ చేయాలని ప్రిన్సిపాల్ నలంద సూచించారు. మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే యోగ ఒక్కటే మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయాలని, అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యోగ విన్యాసాలతో ఆకట్టుకున్న పలువురు విద్యార్థులను ప్రిన్సిపల్ నలంద అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విజయ, శ్రావణి, జరీనా, జాహ్నవి, భవిత, సంజయ్, అలివేలు, ఈశ్వర్, అరవింద్, వాణి, వెంకన్న, అనూష, సునీల, మీరా, స్వప్న, నవ్య, జ్యోతి, రజిని, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, వసంత, శ్రీలత, పుష్పలత తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం రైతులకు రైతు భరోసా ఆపడం సరికాదు

- ప్రభుత్వం రైతులపై వివక్షతా చూపడం సమంజసం కాదు
- వెంటనే రైతులందరికీ రైతుభరోసా పథకాన్ని వర్తింపజేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామెల్



ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నం పాషా,నరహరి స్మారక కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలో రైతులకు రైతు భరోసాను నిలిపివేయడం సరైనది కాదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రంగారెడ్డి జిల్లాలోని 10 మండలాలకు రైతు భరోసా నిలిపివేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ కు ఆనుకొని ఉన్న మండలాలలోని రైతులు ఆకుకూరలు, కూరగాయలు పండించి చాలా అభివృద్ధి అయ్యారనే సాకుతో రైతు భరోసా నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు. భూమిని సాగు చేసుకోని జీవిస్తున్న ప్రజలకు ఆసరా కావలసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై వివక్షత చూపడం సరికాదన్నారు. దాదాపు ఇబ్రహీంపట్నం మండలంలో 20వేల మంది రైతులకు రైతు భరోసా నిలిపివేశారన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఈనెల 23న ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మండల నాయకులు గణేష్, రమేష్, ముసలయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, వంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఎంఈవో పర్వతి సత్యనారాయణ



మెదక్ బ్యూరో/నగర నిజం:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తూప్రాన్ మరియు ఎంపియుపిఎస్ రావెల్లి పాఠశాలలో శనివారం ఉదయం ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల విద్యాధికారి (ఎంఈఓ) పర్వతి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలసి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ "యోగ సాధన ద్వారా మనిషి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలడని, ఇది కేవలం శారీరక వ్యాయామమే కాకుండా మనసుకు ప్రశాంతతనిచ్చే మహత్తర సాధనగా పరిగణించాలి. ప్రతిఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యోగాను తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలి" అని సూచించారు.ఉదయం 6.30 నిమిషాలకు పాఠశాల కు చేరుకున్న ఎంఈఓ స్వయంగా పలు ఆసనాలను ప్రదర్శించి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. తానే చేయడం ద్వారా పిల్లలకు ప్రేరణనిచ్చారు. విద్యార్థులకు యోగాభ్యాసం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, పాఠశాలలో చదువులో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు
- పట్నం నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం, ముకునూర్, రాయపోల్, పోల్కంపల్లి గ్రామాల్లో సుమారు రూ.2 కోట్ల 1 లక్ష 75 వేల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్నం నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతంగా ముందుకు పోతుందని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రణాళిక బద్దంగా అభివృద్ధిలో ముందుకు పోతున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ హయంలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటి పడిందని ఆరోపించారు. అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొంతమంది రైతు భరోసాపై రాజకీయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేకర్ గౌడ్, ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగస్వామి, ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు సీడీపీఓ వినితా దేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈదులగంటి నరేష్ గౌడ్, మంకాల దాసు, ముత్యాల రాజశేఖర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# యోగాతో మానసిక దృఢత్వం, మంచి ఆరోగ్యం

- యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి
- బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య
- ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలి
- జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పీఈటీ సుశీల
- పట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యోగా సాధన







ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ప్రతి రోజూ యోగా చేయడం వల్ల మానసిక దృఢత్వం, మంచి ఆరోగ్యం లభిస్తుందని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విధ్యార్థులచే యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయురాలు లావణ్య మాట్లాడుతూ... మంచి మానసిక, శారీరక ఆరోగ్యం కోసం యోగా చాలా తోడ్పాటు అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తన నిత్య జీవితంలో యోగాని భాగంగా చేసుకుంటే అధ్బుత ఫలితాలు ఉంటాయని, ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చదువుపై మంచి ఏకాగ్రత ఏర్పడుతుందని అన్నారు. తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. యోగా ప్రాచీన భారతదేశంలో అభివృద్ధి చేసిన ఒక ప్రక్రియ అని, ఇది నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అవలంబించడం మన భారతదేశానికి మనకు గర్వకారణమని తెలియజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా అమూల్యమైన సాధనమని అన్నారు. ధైనందిన జీవితంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నిత్య జీవితంలో యోగాను విధిగా అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం పీఈటీ సుశీల మాట్లాడుతూ... యోగాసనాలకు మించిన ఔషధం ప్రకృతిలో మరొకటి లేదన్నారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రస్తుత ఒత్తిడితో కూడిన జీవన శైలిలో యోగా చక్కటి పరిష్కార మార్గమని అన్నారు. శరీరాన్ని, మనసును ఏకం చేసే ధ్యానం, యోగాసనాలు, సూర్య నమస్కారాలు ఉత్తమమైన వ్యాయామ సాధనాలని తెలిపారు. యోగా వల్ల విద్యార్థులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవవచ్చని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో యోగా చేయడం వల్ల మెదడు పనితీరును మెరుగుపరుచుకోవచ్చునని తెలిపారు. ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉండాలంటే యోగా చేయాలన్నారు. అందుకు నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, యాదగిరి, అజయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి సూత్రం యోగా



ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే ప్రధాన సూత్రం యోగ అని శరీరానికి మనసుకి శక్తినిచ్చేదే యోగా అని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యాచారం మండలం కురుమిద్ద ఉన్నత పాఠశాలలో యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇందుకోసం యోగా ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను ప్రతి ఒక్కరూ విధిగా అలవాటు చేసుకోవాలని అన్నారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు విధిగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. దీనివల్ల శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడంలో సహాయపడుతుందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైనా సాధించుకోవచ్చని వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగ చేయవచ్చని కొంత సమయం అందుకు కేటాయించాలని అన్నారు. విద్యార్థులు యోగాసనాలు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం కోర్టు ప్రాంగణంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ... మనిషి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతి రోజు యోగ చేయాలని అన్నారు. అదేవిధంగా భారతదేశం ప్రపంచానికి ఈ యోగాను అందించడం గర్వకారణమని తెలిపారు. ప్రతి ఒక్కరు కనీసం రోజుకు ఒక గంట యోగ చేసి ఆరోగ్యంగా, ఆనందంగా, దృఢంగా ఉండాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ.. యోగా చేసి ప్రతి ఒక్కరూ తనలో ఉన్న నెగటివ్ ఎనర్జీని తీసేసి అందరూ పాజిటివ్ గా ఆలోచించి ప్రశాంతంగా, శాంతియుతంగా, ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్ద%శీ% వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు వై. భాస్కర్, లైబ్రేరియన్ నిట్టు పాండు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొట్టంల మల్లేష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, యోగ ట్రైనర్ నిందు రాజవర్ధన్ రెడ్డి, అరవింద్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత విద్యా అవకాశాలు

- శ్రీ దత్త విద్యాసంస్థల చైర్మన్ జి.పాండురంగారెడ్డి
- ఘనంగా ప్లేస్ మెంట్ అఛీవర్స్ డే 2025 వేడుకలు




ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత విద్యా అవకాశాలు లభిస్తాయని శ్రీ దత్త విద్యాసంస్థల చైర్మన్ జి.పాండురంగారెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం సమీపంలోని శేరిగూడ శ్రీ దత్త విద్యాసంస్థల్లో 2024 విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పొందిన విద్యార్థులందరికీ క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అఛీవర్స్ డే 2025 వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జి.పాండురంగారెడ్డి మాట్లాడుతూ... నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు అత్యాధునిక టెక్నాలజీలలో శిక్షణా ఇస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు 100 శాతం క్యాంపస్ ప్లేస్ మెంట్ లో 46 వివిధ మల్టీ నేషనల్ కంపెనీల్లో విద్యార్థులకు ట్రైనింగ్ తో పాటు ఉద్యోగాలను ఇప్పించడం జరిగిందన్నారు. శ్రీ దత్త విద్యాసంస్థలు నాణ్యమైన విద్యతోపాటు సామాజిక విషయాలపై అవగాహన కల్పిస్తూ సమాజానికి దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం శ్రీ దత్త విద్యాసంస్థల లక్ష్యం అన్నారు. మా విద్యాసంస్థల్లో సీనియర్ అధ్యాపకుల బృందం, ప్లేస్ మెంట్ డిపార్ట్మెంట్ విద్యార్థులపై శ్రద్ధ వహిస్తూ నిరంతరం విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ పొందేలా చేస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రతిభ కృషివల్లే ఈ విజయం సాధ్యమైంది అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు తమ గమ్యాన్ని చేరుకోగలుగుతారని చెప్పారు. విద్యార్థులు టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ పొందితే అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్లేస్ మెంట్ లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను, తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు మేనేజర్ హెచ్ఆర్ టెక్ మహేంద్ర రవిచంద్ర, క్యాంపస్ రిక్రూట్మెంట్ మేనేజర్ ప్రవీణ్, అభిషేక్, శ్రీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ విభవ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ జి దేవేంద్ర విక్రమ్ రెడ్డి, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఆశ్రమంలోని ఘనంగా అబ్దుల్ సమధ్ జన్మదిన వేడుకలు





వనపర్తి జిల్లా నగర నిజం జూన్ 21 వనపర్తి పట్టణంలోని చేయూత ఆశ్రమం లోని శనివారం నాడు జన్మదిన రోజు కావున ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది అబ్దుల్ సమద్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమం లో అనాథ విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మరియు అల్పాహారం , భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ వేడుకల్లో పాల్గొన్నవారు చేయూత ఆశ్రమం, శ్రీనివాస్ రెడ్డి , షేక్ తజ్జు, అజమత్, సాబెర్, ఖలీల్, హాలీమా,అనిసా, అఫ్రిన్ , తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, జూన్ 21 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేసి ధ్యానం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. యోగాభ్యాసకుడు సాయిశివ యోగాసనాలు మరియు ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించి అందరి చేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక మాట్లాడుతూ... శారీరక మానసిక దృఢత్వానికి ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ ప్రతిరోజు దీన్ని అలవాటుగా మార్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక గొప్ప కానుకగా యోగాను అభివర్ణించారు. నిత్యజీవితంలో యోగాను విధిగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఈ నర్సింగరావు, డాక్టర్ రమేష్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.**

# శంషాబాద్‌లో గంజాయి ఆయిల్ పట్టివేత

**కాపు గడ్డలో ఎస్ఓటీ పోలీసుల దాడుల్లో వెలుగు చూసిన గంజాయి బాగోతం**

**కర్రి సాయి పవన్ రెడ్డి, ప్రణీత్ మని తేజ అనే ఇద్దరు నిందితుల అరెస్టు**

**540 గ్రాముల గాంజా ఆయిల్ స్వాధీనం**










రాజేంద్రనగర్, జూన్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కాపుగడ్డ కేంద్రంగా సాగుతున్న గంజాయి ఆయిల్ స్మగ్లింగ్ గుట్టును రట్టు చేశారు ఎస్ఓటి పోలీసులు. ఈ మేరకు 540 గ్రాముల గంజాయి ఆయిల్ ను స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి టీమ్స్... కర్రి సాయి పవన్ రెడ్డి, ప్రణీత్ మని తేజ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కర్రి సాయి పవన్ రెడ్డి (23) ఫోటోగ్రాఫర్ గా జీవనం సాగిస్తున్నాడు. అయితే ఈజీ మనీ కి అలవాటు పడ్డ సాయి పవన్ రెడ్డి.... ఇందుకోసం గంజాయి స్మగ్లింగ్ ను వృత్తిగా ఎంచుకున్నాడు. ఈ మేరకు వైజాగ్ ప్రాంతం నుండి గంజాయి హాశిష్ ఆయిల్ ను తెచ్చి శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో యువతకు విక్రయిస్తున్నాడు. అయితే పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన శంషాబాద్ ఎస్ఓటీ టీమ్స్.... శనివారం రాత్రి శంషాబాద్ లోని కాపుగడ్డ లో దాడులు నిర్వహించారు. ఈ మేరకు ప్రధాన నిందితుడైన కర్రి సాయి పవన్ రెడ్డి (23) తో పాటు ఆయిల్ కొనుగోలు చేస్తున్న ప్రణీత్ మనితేజ (25) ని అరెస్టు చేసి వారి వద్ద నుండి 540 గ్రాముల గంజాయి ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ ప్రధాన నిందితుడు కర్రీ సాయి పవన్ రెడ్డి 2023 లో వైజాగ్ లోని ముువ్వలపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చినట్లు సీఐ బాలరాజు వెల్లడించారు. అయితే జైలుకు వెళ్లి వచ్చిన సాయి పవన్ రెడ్డిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో పట్టుబడ్డ నిందితులను శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ రెండో నిందితుడు కూకట్ పల్లి లోని ఎన్టీఆర్ నగర్ వాసిగా పోలీసులు గుర్తించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్



మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 21 నగర నిజం స్వరాష్ట్ర సాధనం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త శ్రీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా వారి స్మృతికివే మా ఘన నివాళులు మొయినాబాద్ మున్సిపల్, మండల ప్రధాన చౌరస్తాలో ఉన్న విగ్రహానికి నివాళ్ళులు అర్పిస్తున్న టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ పిఏసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, సర్ధానగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ముదిరాజ్ ,జిల్లా మత్స్యకారుల చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ రేనట్ల రాజుగౌడ్,మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్, మండల కిసాన్ సెల్ చైర్మన్ వెంకట్ రెడ్డి, యువజన అధ్యక్షులు విఘ్నేష్ రెడ్డి,గడ్డం వెంకట్ రెడ్డి, హనుమంత్ యాదవ్, అశోక్ యాదవ్, రాఘవ రెడ్డి, విజయ్ రాజ్, బాస్కర్, చంద్రారెడ్డి, వినోద్,మహేందర్రెడ్డి,ఫిరోజ్,యాదగిరి,నరేష్,దేవ్,అజయ్ రెడ్డి,అమీద్,సదానందం గౌడ్, మల్లేష్ యాదవ్, శివ యాదవ్ తదితరు పాల్గొన్నారు

# సౌత్ లాలాగూడలోని సేక్రెడ్ హార్ట్ హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు







లాలాగూడ/ నగర నిజం : సౌత్ లల్లాగూడలోని సేక్రెడ్ హార్ట్ హై స్కూల్ లో శనివారం నాడు యోగ డే దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి యోగా రత్న తురక మేరీ వెలంగిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు సమతుల్య ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. యోగా వల్ల మానసిక శారీరిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా నైపుణ్యం, వ్యక్తిగత శ్రేయస్సు రెండింటినీ పెంపొందించడంలో దృఢంగా యోగా దోహద పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగాను తప్పనిసరిగా చేయాలని సూచించారు.





# లిటిల్ మాస్టర్ హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





నాగోల్ /నగర నిజం: నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 4 ఫత్తుల గూడా లో గల లిటిల్ మాస్టర్ హై స్కూల్ లో శనివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు చేశారు. అనంతరం స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంతే ఘనంగా యోగ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని అన్నారు. యోగ వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ, సమతుల్యమైన ఆరోగ్యం, మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.



NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE